




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 111 | కర్నూలు | శుక్రవారం 16 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







## వీరయ్య చౌదరి హంతకులకు కఠిన శిక్ష

### కుటుంబ సభ్యులను పరామర్శించిన లోకేశ్





ఒంగోలు,మే15((శ్రీచక్ర) ఇటీవల ఒంగోలులో దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు-అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని మాజీ ఎంపీపీ నివాసానికి మంత్రి వెళ్లారు. వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటు-ంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ ఎంపీపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో వీరయ్య చౌదరి తనతో పాటు- అడుగులు వేశారని లోకేశ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన ఆయన దారుణహత్యకు గురవడం బాధాకరమని తెలిపారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. వీరయ్య చౌదరి కుటు-ంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటు-ందని భరోసా ఇచ్చారు. కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లోకేశ్ వెంట మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు

# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి




**వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి**
**అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీస్వాధీనం చేసుకోవాలి**
**పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్**
**కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



న్యూఢిల్లీ,మే15((శ్రీచక్ర) : బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శత్రవులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు.

## కాటన్ ముందుచూపు మరువలేనిది: బాబు



అమరావతి,మే15(శ్రీచక్ర) : సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు నిర్మించి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి సర్ ఆర్థర్ కాటన్ చేసిన కృషిని ఎవరూ మర్చిపోలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సర్‌ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా మహానుభావుని స్మృతికి నివాళులర్పిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. ఒక వ్యక్తి తలుచుకుంటే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో కాటన్ మహాశయుడు రుజువు చేశారని ప్రశంసించారు. రాజమహేంద్రవరంలో 1852లో గోదావరి నదిపై ధవలేశ్వరం బ్రిడ్జిని ఇంజినీర్ సర్ అర్థర్ కాటన్ నిర్మించారు.

## జీ అలర్ట్..

### రాష్ట్రంలో వర్షాలే.. వర్షాలు

విశాఖ(శ్రీచక్ర) : రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో అల్లూరి జిల్లా, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలో రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం వుందని హెచ్చరించారు. రాబోయే రెండు రోజులూ ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. రాబోయే ఐదు రోజులు రాష్ట్రంలో కొన్నిచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.గరిష్ట ఉష్ణోగ్రతల్లో చెప్పుకోదగ్గ మార్పులు ఉండవని, రాబోయే వారం రోజుల్లో ఉష్ణోగ్రతల్లో స్వల్ప తగ్గుదల కనిపించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గడిచిన 24 గంటల్లో జంగమహేశ్వరపురం నెల్లూరులో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిందన్నారు. ఏలూరు 55 మిల్లీమీటర్లు, పార్వతీపురం లో 52 మిల్లీలీటర్లు వర్షపాతం నమోదు అయిందని తెలిపారు. నైరుతి రుతు పవనాలు అండమాన్ పరిసర ప్రాంతాల నుంచి రాగల రెండు మూడు రోజుల్లో దక్షిణ బంగాళాఖాతంలోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించారు.


# ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

### అప్పుడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం
### విదేశాంగశ్యాఖ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మే15(శ్రీచక్ర) : ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు.

# అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకలు

### ఆమె ముందుచూపుతో అనేక సంస్కరణలు చేపట్టారు
### నివాళి అర్పించిన దగ్గుబాటి పురంధేశ్వరి



విజయవాడ,మే15(శ్రీచక్ర) ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి హోల్కర్ ఆలోచించి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేశారని చెప్పారు. పరిశ్రమలకు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటిపై ఆనాడే దృష్టి పెట్టారని అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకల ఏర్పాటు-కు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు మీనాక్షి లేఖీ, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ..మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హోల్కర్ చట్టసవరణలు చేశారని గుర్తుచేశారు. భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దళితులకు భూములు కేటాయించటం వారికీ సంక్షేమం అందించటంలో అహల్య భాయి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1795వ సంవత్సరం ముందే ఇవన్నీ చేశారంటే అహల్య భాయికు ఎంత ముందు చూపు ఉందో అర్థమవుతుందని తెలిపారు. చేనేత రంగం వెనుకబడుతున్న పరిస్థితుల్లో మహేశ్వర్ అనే ప్రదేశంలో వారి ఉనికిని కాపాడారని అన్నారు. మహిళల్లో ధైర్యాన్ని అహల్య భాయి నింపారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అహల్య భాయి సేవా కార్యక్రమాల కోసం రాష్ట్ర ఖజానా నుంచి ఎప్పుడు ఒక్క రూపాయి తీసుకోలేదని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు మన దేశంలోని గుడులు గోపురాలపై దాడులు చేశాయని చెప్పారు. ఆలయాలను పరిరక్షించటానికి గర్భగుడి ఉండాలనే ఆలోచనలతో అహల్య భాయి నిర్మించారని అన్నారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకు ఎన్నో ఆలయాలను అహల్యభాయి నిర్మించారని చెప్పారు. మణికర్ణిక ఘాట్లు- వ్యాపారానికి ఉపయోగపడేలా ఒక ఆలోచనతో పరిపాలన ఉండేదని అన్నారు. ఇలాంటి చాలా గొప్ప నిర్ణయాలు ఆలోచనలతో అహల్య భాయి పాలన ఉండేదని చెప్పారు. ఇలాంటి వ్యక్తుల ఆలోచన ఆదర్శంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ఉద్ఘాటించారు. 11వ ఆర్థిక శక్తిగా ఉండే భారత్.. మోదీ హయాంలో 4వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని గుర్తుచేశారు. జపాన్ దేశం కంటే ఆర్థిక శక్తిగా ముందుండే రోజులు రాబోతున్నాయని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. అహల్య భాయి ఒక మహిళగా సమాజం కోసం ఎంతగానో కృషి చేశారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖీ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి లేఖీ మాట్లాడారు. 30సంవత్సరాల పరిపాలనలో అహల్య భాయి వినూత్న ఆలోచనలతో మహారాష్ట్రను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. పీశ్వాలకు ఉత్తర ప్రత్యుత్తరాలతో అహల్య భాయి చాతుర్యతను ప్రదర్శించారని చెప్పారు. మహిళ పీశ్వాలకు సైతం సమాధానం చెప్పి సమాజం కోసం అహల్య భాయి నిలబడ్డారని ఉద్ఘాటించారు. -

# సుప్రీంకోర్టులో సజ్జల భార్గవ్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ, మే 15(శ్రీచక్ర) : తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేత సజ్జల భార్గవ్ రెడ్డికి చుక్కెదురైంది. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సజ్జల భార్గవ్ రెడ్డి సుప్రీంకోర్టులో విచారణ దాఖలు చేశారు. భార్గవ్ పిటిషన్‌పై జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్‌తో కూడన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.అయితే సీనియర్ న్యాయవాదులు ఎవరు అందుబాటులో లేని కారణంగా ఈ కేసు వాయిదా వేయాలని సుప్రీం ధర్మాసనాన్ని సజ్జల భార్గవ్ తరపు న్యాయవాది కోరారు. అయితే ఎస్సీ, ఎస్టీ కేసు కాబట్టి ట్రయల్ కోర్టుకే వెళ్లాల్సి ఉంటుందని సూచించింది. ఇక్కడ విచారణ కుదరదని తెల్చి చెప్పంది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది వాదనల కోసం ఈ కేసును వచ్చే వారానికి ధర్మాసనం వాయిదా వేసింది.సజ్జల భార్గవ్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయింది. ఈ కేసు విచారణ చేపట్టాలని ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసు విచారణ చేట్టమని ఏపీ హైకోర్టు తెలిపింది. ఆ క్రమంలో ఈ పిటిషన్‌కు హైకోర్టు కొట్టేసింది. దీనిని సవాల్ చేస్తూ సజ్జల భార్గవ్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణకు కింద కోర్టుకు వెళ్లాలని సూచించింది. అంతేకానీ.. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ విచారణ సాధ్యం కాదని స్పష్టం చేసింది.మరోవైపు మద్యం కుంభకోణం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్ రెడ్డికి మూడు రోజుల పాటు సిట్ అధికారుల కస్టడీకి ఇస్తూ కోర్టు ఆదేశిం చింది. దీంతో గురువారం తొలిరోజు సజ్జల శ్రీధర్ రెడ్డిని



అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఈ విచారణ కొనసాగింది. మద్యం పాలసీ రూపకల్పన, డిస్టలరీలకు అనుమతులు,సేల్స్‌కు సంబంధించి ప్రశ్నలను సజ్జల శ్రీధర్ రెడ్డికి సిట్ అధికారులు సంధించినట్లు తెలుస్తోంది.అయితే రాజ్ కసిరెడ్డి, ప్రభుత్వ పెద్దల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే తాను పని చేశానట్లు సజ్జల శ్రీధర్ రెడ్డి.. సిట్ అధికారులకు వెల్లడించినట్లు సమాచారం. శుక్రవారం, శనివారం సైతం సజ్జల శ్రీధర్ రెడ్డిని విచారించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విజయవాడ జిల్లా జైలు అధికారులకు సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అధికారులు అప్పగించారు.

# సంపాదకీయం

## పాకిస్తాన్ కోలుకోవడం అంత ఈజీ కాదు

భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్ తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలు పాకిస్థాన్‌ను చావుదెబ్బ తీశాయి. ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను అవి ప్రభావితం చేస్తూనే ఉంటాయి. పహెల్గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. మే 7, 2025న చేపట్టిన ఆపరేషన్ సింధూర్.. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశ సైనిక, వ్యూహాత్మక పరాక్రమాన్ని ప్రదర్శించింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఈ సర్జికల్ స్ట్రైక్ చేసిందిసింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, గగనతలాన్ని మూసివేయడం, ప్రత్యక్ష, పరోక్ష వాణిజ్యంపై పూర్తి నిషేధం వంటి ఈ చర్యలే అందుకు కారణం. ఉగ్రవాదం, వాణిజ్యం రెండు కలిసి సాగవు అంటూ ప్రధాని మోదీ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.సింధు జలాల ఒప్పందం నిలిపివేత.. 1960 సెప్టెంబర్ 19న కుదిరిన సింధూ జలాల ఒప్పందం.. భారత్, పాకిస్తాన్ మధ్య ఒక ముఖ్యమైన నీటి భాగస్వామ్య ఒప్పందం. తొమ్మిది సంవత్సరాల చర్చల తర్వాత ప్రపంచ బ్యాంకు దీనికి మద్దతు ఇచ్చింది. దీనిపై అప్పటి భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకం చేశారు. భారత ప్రభుత్వం ప్రకారం.. పాకిస్తాన్ సింధూ నది వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడి ఉంది. దాని 16 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిలో 80 శాతం నీటిపారుదల, దాని మొత్తం నీటి వినియోగంలో 93 శాతం వాటా కలిగి ఉంది. ఈ నదీ వ్యవస్థ 237 మిలియన్ల మందికి మద్దతు ఇస్తుంది. గోధుమ, వరి, పత్తి వంటి కీలక పంటల ద్వారా పాకిస్తాన్ జిడిపిలో 25 శాతం వాటాను అందిస్తుంది. అయితే మంగళా, టార్బెలా వంటి ప్రధాన జలాశయాలలో పరిమితమైన లైవ్ వాటర్ నిల్వ, వార్షిక ప్రవాహ సామర్థ్యంలో కేవలం 10 శాతం ఉండటంతో నీటి సరఫరాలో అంతరాయం వల్ల తీవ్రమైన వ్యవసాయ నష్టం, ఆహార అభద్రత, నగరాల్లో నీటి కొరత, విస్తృత విద్యుత్ అంతరాయాలకు కారణమవుతుంది. ఈ అంతరాయాలు వస్త్రాలు, ఎరువులు వంటి కీలక రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది విస్తృత ఆర్థిక, విదేశీ మారక ద్రవ్య సంక్షోభానికి దారితీస్తుంది.వాణిజ్యం రద్దు.. మే 2న జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఈఖ 2023లో కొత్త నిబంధనను ప్రవేశపెట్టిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ పాకిస్తాన్ నుండి దిగుమతులపై పూర్తి నిషేధం విధించింది. ఈ నిర్ణయం "తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పాకిస్తాన్‌లో ఉద్భవించే లేదా ఎగుమతి చేసే అన్ని వస్తువుల ప్రత్యక్ష లేదా పరోక్ష దిగుమతి లేదా రవాణాను తక్షణమే నిషేధించాలని'' నిర్దేశిస్తుంది. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన ఆర్థిక వ్యవస్థతో పోరాడుతున్న పాకిస్తాన్‌పై 'పరోక్ష' దిగుమతుల నిషేధం తీవ్రంగా ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య ప్రత్యక్ష వాణిజ్యం తక్కువగా ఉన్నప్పటికీ, గణనీయమైన పరిమాణంలో వస్తువులు థర్డ్ పార్టీ దేశాల ద్వారా వర్తకం నడుస్తోంది. ఒక నివేదిక ప్రకారం.. దాదాపు 500 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన డ్రై ఫ్రూట్స్, రసాయనాలు వంటి వస్తువులు ఇతర దేశాల ద్వారా భారతదేశానికి చేరుకుంటాయి. భారతదేశం విధించిన నిషేధంతో పరోక్ష దిగుమతులను కూడా కవర్ చేస్తూ కస్టమ్స్ అధికారులు ఇప్పుడు మధ్యవర్తిత్వ దేశాల ద్వారా పాకిస్తాన్ వస్తువులను నిరోధించగలరని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది.ఎయిర్ స్పేస్ మూసివేయడం.. పాకిస్తాన్ రిజిస్టర్డ్, ఆపరేట్ చేయబడిన లేదా లీజుకు తీసుకున్న అన్ని విమానాలు వాణిజ్య, సైనిక, పౌర విమానాలు సహా భారత గగనతలాన్ని ఉపయోగించకుండా నిషేధిస్తూ ఇండియా ఎయిర్‌మెన్ కు నోటీసు జారీ చేసింది. ఈ చర్య విమాన షెడ్యూల్‌లకు గణనీయంగా అంతరాయం కలిగిస్తుంది. ప్రయాణ సమయాలను పొడిగిస్తుంది. పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ నిర్వహణ ఖర్చులను పెంచుతుంది. విమాన ప్రయాణ వ్యవధిని పొడిగించడం వల్ల ఎక్కువ ఇంధనం, ఎక్కువ సిబ్బంది షిఫ్ట్‌లు అవసరం అవుతాయి.సరిహద్దుల మూసివేత.. భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధాన వాణిజ్య వారధి అయిన అట్టారి సరిహద్దును మూసివేయడం వలన పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. ఈ చర్య వస్తువుల ప్రవాహానికి అంతరాయం కలిగిస్తుంది. ఈ మార్గంపై ఎక్కువగా ఆధారపడే చిన్న వ్యాపారులు, తయారీదారులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అదనంగా భారత యాత్రికులు వీసా లేకుండా పాకిస్తాన్‌లోని సిక్కుల అత్యంత గౌరవనీయమైన పుణ్యక్షేత్రాలలో ఒకదాన్ని సందర్శించడానికి వీలు కల్పించే కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌కు తాత్కాలికంగా నిలిపివేయాలని భారత్ తీసుకున్న నిర్ణయం ఆ ప్రాంతంలో పర్యాటకాన్ని ప్రభావితం చేస్తుంది.షిప్పింగ్, పార్శిల్ సేవలపై నిషేధం.. భారత్, పాకిస్తాన్ మధ్య షిప్పింగ్, పార్శిల్ సేవలను భారత ప్రభుత్వం నిషేధించడం వలన ఇప్పటికే వెంటిలేటర్‌పై ఉన్న పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై మరింత దెబ్బతినే అవకాశం ఉంది. షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తిరిగి మార్చవలసి రావచ్చు. దీని వలన డెలివరీలలో జాప్యం జరుగుతుంది. ప్రపంచ వాణిజ్య నెట్‌వర్క్‌లతో పాకిస్తాన్ కనెక్టివిటీకి అంతరాయం కలుగుతుంది. అదనంగా పాకిస్తాన్ నౌకలను భారత ఓడరేవులను ఉపయోగించడంపై నిషేధం ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న దేశ లాజిస్టిక్స్, షిప్పింగ్ పరిశ్రమను మరింత దెబ్బతీస్తుంది. తగ్గిన వాణిజ్యం, పెరిగిన ఖర్చుల కారణంగా పాకిస్తాన్‌లో మొత్తం ఆర్థిక పరిస్థితి మరింత బలహీనపడవచ్చు.బాగా ఆలోచించిన వ్యూహం ద్వారా, భారతదేశం కీలకమైన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కూల్చివేయడంలో, కీలకమైన సైనిక ముప్పులను తటస్థీకరించడంలో, చాలా కాలంగా క్షీణించిన నిరోధాన్ని పునరుద్ధరించడంలో విజయం సాధించింది. పూర్తి స్థాయి యుద్ధం, పౌర ప్రాణనష్టాలను నివారించేటప్పుడు ఇదంతా సాధించబడింది. టామ్ కూపర్, జాన్ స్పెన్సర్, జెన్నిఫర్ జెంగ్ నొక్కిచెప్పినట్లుగా, ఈ ఆపరేషన్ భారతదేశం అభివృద్ధి చెందుతున్న రక్షణ సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది.

# గాలి జాతకం అలా అయిపోయిందే..?



హైదరాబాద్, మే 15, కోట్లు ఉన్నప్పటికీ ప్రయోజనం ఏముంది? జీవితంలో ఎక్కువ భాగం జైలుకే పరిమితమయితే ఇక సంపాదించింది అనుభవించడం కూడా లేని అది దరిద్రమైన జాతకం గాలి జనార్ధన్ రెడ్డిది. అక్రమంగానో.. ఎలాగోనో గాలి జనార్థన్ రెడ్డి కోట్లాది రూపాయలు కూడబెట్టారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన గాలి కుటుంబం కర్ణాటకు వెళ్లి సెటిలయింది. కర్ణాటకలో అనేక వ్యాపారాలు చేసి కోట్లాది రూపాయలను కూడబెట్టింది. గాలి జనార్థన్ రెడ్డికి ఎన్ని కోట్ల రూపాయలు ఉన్నాయో ఆయన కుమార్తెకు చేసిన వివాహంలో చేసిన హంగూ ఆర్భాటాలు చూస్తేనే అర్థమవుతుంది. బంగారు పళ్లేలు, నగలు, నట్రా.. ఇలా ఒకటేమిటి.. బంగారంతో పొదిగిన అన్నీ విలువైన వస్తువులు.కాలుకదిపితే ఏ కారు వస్తుందో ఆయనకు కూడా తెలియదు. ఇక ఇంట్లో ఉన్నా బయట ఉన్నా ఏసీల్లోనే గాలి సేదతీరతారు. అలాంటి గాలి జనార్థన్ రెడ్డి ఇప్పుడు చంచల్ గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు గాలి జనార్థన్ రెడ్డితో పాటు మరో నలుగురికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. వీరిపై ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానాను కూడా విధించింది. గతంలోనూ కొన్నేళ్ల పాటు గాలి జనార్థన్ రెడ్డి శిక్ష అనుభవిస్తూ జైలు జీవితం గడిపారు. అయితే ఆ శిక్షను మినహాయించాలని కోరినా న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీంతో గాలి జనార్థన్ రెడ్డి చంచల్ గూడ జైలులో నిందితుడిగా ఉంటూ ఉన్నారుఇంట్లోనే మనం ఉండలేకపోతున్నాం. ఇక బిజినెస్ మాగ్నెట్ అయిన గాలి జనార్థన్ రెడ్డి జైల్లో ఉక్కపోతకు మగ్గిపోతున్నారట. తనకు జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించాలంటూ గాలి జనార్థన్ రెడ్డి పిటీషన్ వేశారు. అయితే గాలి పిటీషన్ ప్రస్తుతం రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. ఈ కేసులో విచారించి ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియదు కానీ గాలి జనార్థన్ రెడ్డి జైలు జీవితం గడపలేకపోతున్నారని అర్థమవుతుంది. తనకు ఇంటి నుంచి భోజనంతో పాటు నిద్రించడానికి బెడ్, ఫ్యాన్ తో పాటు మరికొన్ని సౌకర్యాలు కోరుతున్నారు. పాపం చేసిన గాలికి ఈ శిక్ష సరిపోతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అక్రమాలకు అనుభవించాల్సిందేనంటూ కామెంట్స్ వినపడుతున్నాయి. రాజకీయాల్లో పోటీ చేసే అవకాశం కూడా లేనట్లే.అందుకు జనార్దన్ రెడ్డి స్పందిస్తూ.. తన వయసును, తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి, శిక్షను తగ్గించాలని కోరారు. ఆయన విన్నపై జడ్జి స్పందిస్తూ..'ఈ కేసులో పదేళ్ల శిక్ష ఎందుకు వేయకూడదు' అని ప్రశ్నించారు. తాను ఇప్పటికే నాలుగేండ్లకు పైగా సామాజిక సేవ చేస్తున్నానని.. బళ్లారితో పాటు గంగావతిలో కూడా ప్రజలు తనను అఖండ మెజారిటీతో గెలిపించారని ఈ సందర్భంగా గాలి జనార్దన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. తన సేవలను గుర్తించినందుకే ప్రజలు గెలిపించారని చెప్పారు. ఆయన వాదనలు విన్న న్యాయస్థానం.. చివరకు ఆయనకు ఏడేళ్ల శిక్షను ఖరారు చేస్తూ తీర్పు వెల్లడించింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో.. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమ తవ్వకాల కేసు సంచలనం సృష్టించింది. ఏపీ అనంతపురం జిల్లాలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో అక్రమ తవ్వకాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఈ వ్యవహారం అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. సీబీఐ ఈ కేసును విచారించి.. పలువురిపై ఛార్జ్ షీట్ దాఖలు చేసింది.విచారణలో భాగంగా గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డి, వీడీ రాజగోపాల్, మెఫజ్ అలీ ఖాన్, ఓఎంసీ కంపెనీని దోషులుగా నిర్ధారించింది. వీరికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. అలానే ఈ కేసుకలో ఆరోపణలు ఎదుర్కొన్న సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలను నిర్దోషులుగా ప్రకటించింది. గతంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని హైకోర్టు నిర్దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే.

# ట్రంప్ టవర్స్ కు ఎసరు...

హైదరాబాద్, మే 15, హైదరాబాద్ రియాల్ ఎస్టేట్ మార్కెట్‌లో గ్లోబల్ బ్రాండ్‌గా పేరొందిన ట్రంప్ రియాల్టీ సంస్థ కోకాపేటలో అత్యంత విలాసవంతమైన టవర్స్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కాకముందే స్థల యాజమాన్య వివాదంలో చిక్కుకుంది. ఈ వివాదం ట్రంప్ టవర్స్ నిర్మాణ ప్రణాళికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ట్రంప్ ఆర్గనైజేషన్ భారతదేశంలో ఇప్పటికే ముంబై, కోల్‌కతా, గుర్‌గావ్, పుణెలలో విలాసవంతమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా నిర్మించింది. ఇప్పుడు హైదరాబాద్‌లోని కోకాపేట గోల్డెన్ మైల్ ప్రాంతంలో రూ3,500 కోట్ల విలువైన ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో మూడు టవర్లు, 66 అంతస్తులు, 243 మీటర్ల ఎత్తుతో నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్‌కు భారతీయ భాగస్వామిగా ఐరా రియాల్టీని ఎంచుకున్నారు. కోకాపేటలోని గోల్డెన్ మైల్ ప్రాంతంలో ఐరా రియాల్టీకి చెందిన స్థలంలో ఈ టవర్ల నిర్మాణం జరగనుంది. అనుమతుల ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు ప్రచారం జరిగింది, మరియు ఈ ఏడాది చివరలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఈ భారీ ప్రాజెక్ట్ మొదలు కాకముందే స్థల యాజమాన్య వివాదం తలెత్తింది. నాందెల రామ్‌రెడ్డి అనే వ్యక్తి తాను కూడా ఈ స్థలంలో సహ యజమాని అని, తనకు తెలియకుం డానే ట్రంప్ టవర్స్ నిర్మాణ ప్రకటనలు జరిగాయని ఆరోపిస్తూ బహిరంగ లీగల్ నోటీసు జారీ చేశారు. రామ్‌రెడ్డి తరపు న్యాయవాది జారీ చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, గోల్డెన్ మైల్ ప్రాంతంలోని 12,602 గజాల స్థలంలో రామ్‌రెడ్డికి 425 గజాల వాటా ఉంది. ఈ స్థలాన్ని ఐరా రియాల్టీతోపాటు పది మందికి పైగా వ్యక్తులు కలిసి కొనుగోలు చేశారని, అందులో రామ్‌రెడ్డి ఒకరని వారు పేర్కొన్నారు.రామ్‌రెడ్డి తనకు సమాచారం ఇవ్వకుండా ఈ స్థలంపై ట్రంప్ టవర్స్ నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం తన హక్కులను కాలరాసినట్లు భావిస్తున్నారు. ఈ విషయంలో తాను ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.ఈ స్థల యాజమాన్య వివాదం ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇటువంటి చట్టపరమైన సమస్యలు పరిష్కారం కాకపోతే, ప్రాజెక్ట్ ఆలస్యం కావచ్చు లేదా పూర్తిగా రద్దయ్యే ప్రమాదం ఉంది. గతంలో కూడా హైదరాబాద్‌లోని కొన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లు స్థల వివాదాల కారణంగా ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయి.ఐరా రియాల్టీ, ట్రంప్ ఆర్గనైజేషన్ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తాయనేది ఇప్పుడు కీలకం. ఒకవేళ రామ్‌రెడ్డితో చర్చలు జరిపి, ఆయన వాటాను కొనుగోలు చేయడం లేదా ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించగలిగితే, ప్రాజెక్ట్ పురోగతిలోకి వెళ్లే అవకాశం ఉంది. అలా కాకపోతే, ఈ వివాదం చట్టపరమైన పోరాటంగా మారి, ప్రాజెక్ట్‌ను వెనక్కి నెట్టవచ్చు.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ గత కొన్నేళ్లుగా వేగంగా వృద్ధి చెందుతోంది. కోకాపేట, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రాంతాలు విలాసవంతమైన నివాస ప్రాజెక్ట్‌లకు కేంద్రంగా మారాయి. ట్రంప్ టవర్స్ వంటి గ్లోబల్ బ్రాండ్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టే అవకాశం ఉంది. అయితే, స్థల వివాదాలు వంటి సమస్యలు ఈ అవకాశాలను అడ్డుకోవచ్చు. రియల్ ఎస్టేట్ నిపుణులు ఈ వివాదం ఇతర డెవలపర్లకు కూడా ఒక హెచ్చరికగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. స్థల కొనుగోళ్లలో సహ యజమానులతో స్పష్టమైన ఒప్పందాలు, అనుమతులు,చట్టపరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో ఈ ఘటన తెలియజేస్తోంది.

# గులాబీలో కుర్చీలాట

హైదరాబాద్, మే 15, )భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ చీలిక ముంగిట నిలిచిందా? ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. తన వారసుడి ప్రకటనకు ముహూర్తం పెట్టేసి రాజకీయ విరమణ లేదా రాజకీయ సన్యాసానికి రంగం సిద్ధం చేసేసుకున్నారా? అంటే బీఆర్ఎస్ లో గత కొన్ని రోజులుగా వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే ఔనన్న సమాధానమే వస్తున్నది. గత కొంత కాలంగా ఒక పద్ధతి ప్రకారం పార్టీలో హరీష్ రావు ప్రాధాన్యత తగ్గుతూ లేదా తగ్గిస్తూ వస్తున్న తీరు, అలాగే ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, పార్టీ అధినేత కుమార్తె కల్వకుంట్ల కవిత పార్టీ లైన్ కు భిన్నంగా చేస్తున్న వ్యాఖ్యలు గమనిస్తే.. పార్టీ పగ్గాల విషయంలో బీఆర్ఎస్ లో మూడు కుర్చీలాట జోరుగా సాగుతున్నదని పరిశీలకులు అంటున్నారు. 2023 ఎన్నికలలో బిఆర్ఎస్ పరాజయం తరువాత నుంచీ ఆ పార్టీ అధినేత కేసీఆర్ పొలిటికల్ గా ఏమంత యాక్టివ్ గా లేరు. ఇంత కాలం ఆయన రాజకీయాల నుంచి తాత్కాలిక విరామం మాత్రమే తీసుకున్నారని అంతా భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడిప్పుడే పార్టీ వర్గాలలో కూడా ఆయన తీసుకున్నది తాత్కాలిక విరామం కాదనీ,రాజకీయ విరమణేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు పూర్తిగా పగ్గాలు అప్పగించేయడమే తరువాయి అన్న వార్తలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అందుకు అనుగుణంగా కేసీఆర్ నెమ్మదిగా పావులు కదుపుతున్నారని అంటున్నారు. అందులో భాగంగానే ఇటీవల వరంగల్ వేదికగా జరిగిన పార్టీ పాతికేళ్ల సభలో హరీష్ రావు ప్రస్తావన, ప్రాముఖ్యత ఇసుమంతైనా లేకుండా అంతా కేటీఆరే అన్నట్లుగా నిర్వహించారంటున్నారు. అదే సమయంలో విషయాన్ని గుర్తించిన హరీష్ రావు తన దారి తాను చూసుకునేందుకు నిర్ణయించుకున్నారన్న వార్తలూ జోరుగా వినిపించాయి. అదే సమయంలో కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత కూడా తన సంగతేంటంటూ గొంతెత్తుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా ఆమె రామానుజపురంలో నాంచారమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోది చెప్పే నాంచారమ్మలు కవిత భవిష్యత్ లో తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. వారి మాటలను చిరునగవుతో విన్న కవిత జై తెలంగాణ అంటూ నినదించారు. ఈ సంఘటన యథాలాపంగా జరిగింది కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఆమె సామాజిక తెలంగాణ సాధన ఇంకా మిగిలే ఉందంటూ చేసిన వ్యాఖ్యకు దీనిని జోడించి సొంత సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారంటున్నారు. అది పక్కన పెడితే.. సందర్భంతో సంబంధం లేకుండా తాను కేసీఆర్ ఎవరికి పగ్గాలు అప్పగించినా స్వాగతిస్తానంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను కూడా ఆయనలోని అసంతృప్తికి,అసహనానికీ తార్కానంగా చెబుతున్నారు. అదే సమయంలో హరీష్ పార్టీ తదుపరి అధ్యక్షుడి విషయం లేవనెత్తడాన్ని కేసీఆర్ పొలిటికల్ రిటైర్మెంట్ కు రెడీ అయిపోయారన్న సంకేతాన్ని ఇవ్వడమేనని చెబుతున్నారు.పార్టీ శాసనసభా పక్ష నేతగా కేటీఆర్ అంగీకరించని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు.. ఇప్పుడు ఏకంగా పార్టీ అధ్యక్ష పగ్గాలనే అప్పగిస్తానని కేసీఆర్ అంటే అంగీక రిస్తారా అన్న అనుమానాలూ సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.పార్టీ అధినేతగా కేసీఆర్ ఉన్నంత వరకూ ఆయన అభిప్రాయాన్ని కాదని ఎవరూ అనరు కానీ, ఒక సారి ఆయన ఆ స్థానం నుంచి తప్పుకుంటే మాత్రం కేసీఆర్ మాట ఇక పార్టీలో ఎంత మాత్రం శిలాశాసనం అన్న పరిస్థితి ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పరిశీలకులు బీఆర్ఎస్ చీలిక అంచున ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### రైలు లో మంటలు..ప్రయాణికులు సురక్షితం

యాదాద్రి ,యాదాద్రి జిల్లా బీబీనగర్ వద్ద రైలులో మంటలు చెలరేగాయి. మిర్యాలగూడ నుంచి కాచిగూడ వెళుతున్న రైలు భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి దాటుతుండగా పొగలు అలుముకున్నాయి. గమనించిన ప్రయాణికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. బీబీనగర్ రైల్వే స్టేషన్లో రైలును ఆపిన సిబ్బంది ఫైరింజన్ సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదన్నారు.

# ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలో జిల్లాకు ర్యాంకుల పంట

పెద్దపల్లి గత ఏప్రిల్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్ కార్యాలయా లకు, ఉద్యోగులు, జిల్లాలకు ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి పూర్వపు జిల్లాల వారిగా ర్యాంకులను ప్రకటించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు అత్యధిక ర్యాంకులు పొందిన పలువురికి ఎస్ ఈ మాధవరావు అభినందనలు తెలిపారు. ఈ విజయం అందరి సమష్టి కృషితోనే సాధ్య మైనదని కంపెనీలో పెద్దపల్లి జిల్లా 2వ ర్యాంక్ సాధించిందని తెలిపారు. రూరల్ సెక్షన్ విభాగంలో 1, 2, 3, 4, 5 వ ర్యాంక్స్ ను పెద్దపల్లి జిల్లా సెక్షన్ లు కైవసం చేసుకున్నాయని, వాటిలో కాట్నపల్లి 1 వ, బసంత్ నగర్ 2వ, అంతర్గం 3వ, ఖిలావనపర్తి 4వ ఎలిగేడు 5వ ర్యాంక్స్ ను సాధించినట్లు తెలిపారు. అర్బన్ సెక్షన్స్ లో పెద్దపల్లి టౌన్ 5వ ర్యాంక్ సాధించిందని, సబ్ డివిజన్ రూరల్ విభాగంలో సుల్తానాబాద్ ఏడిఈ శ్రీనివాస్ కి 1వ ర్యాంక్, ధర్మారం ఏడిఈ విజయ్ గోపాల్ సింగ్ కు 5వ ర్యాంక్ దక్కగా, డివిజన్ లలో పెద్దపల్లి డిఈ అదనపు ఇన్చార్జి రవి 1 వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఏఈ, ఏడిఈ, సబ్ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ అందరి కృషితోనే పెద్దపల్లి డివిజన్ డిఈ టెక్నికల్ బి. రవి కి 1 వ ర్యాంక్ వచ్చిందన్నారు. 16 జిల్లాలలో పెద్దపల్లి జిల్లా 2వ ర్యాంక్ రావడానికి కృషి చేసిన ప్రతీ ఉద్యోగికి సర్కిల్ తరుపున సూపరింటెండింగ్ ఇంజనీర్ మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పూర్వపు కరీంనగర్ జిల్లాలో రూరల్ సబ్ డివిజన్ లలో శ్రీరాంపూర్ ఏడిఈ మధుకర్ కు ర్యాంక్ దక్కింది. పూర్వపు కరీంనగర్ జిల్లాలో సబ్ డివిజన్ అర్బన్ లో రామగుండం ఏడిఈ రమేష్ కి ర్యాంక్ దక్కింది. ముమ్ముందు అందరూ కష్టపడి పెద్దపల్లి జిల్లాకు ఇంకా మంచి ర్యాంక్ లు తీసుకురావాలని, మన సంస్థను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్దామని పెద్దపల్లి సూపరింటెండింగ్ ఇంజనీర్ మాధవరావు విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని కోరారు. జిల్లాలో ర్యాంకులు సాధించిన అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**70 లక్షల రూపాయలతో వృద్ధాశ్రమం నిర్మాణం**

పెద్దపల్లిమహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమై న విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్ర మంలో నిరాదరణలో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యత ను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాలరావుతో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ కార్యదర్శి శోభ, కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు.

# చంద్రబాబు పాలనకు ట్రేడ్‌మార్క్‌గా నిలవనున్న సంక్షేమ క్యాలెండర్: జీవీ



వినుకొండ టౌన్ మే 15 ((శ్రీచక్ర). )రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో కూటమి ప్రభుత్వం ఏడాది సందర్భం నిర్వహించుకోబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థంగా, పారదర్శకంగా ప్రజలందరికీ అందించేందుకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోలో తీసుకున్న కీలక నిర్ణయాలే అందుకు నిదర్శనమన్నారాయన. ప్రజలకు ప్రతి నెలా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ఏడాది మొత్తానికి సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయాలని నిర్ణయాన్ని విప్లవాత్మకంగా అభివర్ణించారు. అది చంద్రబాబు పాలనకు ట్రేడ్‌మార్క్‌గా నిలవబోతోందన్నారు. ప్రతి నెల ఏయే పథకాలు అమలులోకి వస్తాయి, లబ్ధిదారులకు ఎలా అందుతాయనే వివరాలు స్పష్టంగా అందించడం ద్వారా ప్రజలకు సమాచారం ఇవ్వడంతో పాటు విపక్ష రాజకీయ విమర్శలకూ సరైన సమాధానం చెప్పినట్లు అవుతుందన్నారాయన. ఈ నిర్ణయం పథకాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని కూడా పెంపొందిస్తుందని అభిప్రాయ పడ్డారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికాప్రకటనలో దీపం 2.0 పథకం కింద 90.1 లక్షల మంది లబ్ధిదారులకు 3సిలిండర్ల కు ఒకేసారి నగదు చెల్లింపులు, సిలిండర్ తీసుకోకున్నా ఇవ్వాలన్న నిర్ణయం పేదలకు వరంగా పేర్కొన్నారు. వీటిద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం వైపు సాగుతోందని స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు అయిందన్నారు. జూన్ 12కే తల్లికి వందనం అమలుతో లక్షలమంది పేద విద్యార్థులకుమేలుజరగనుండడం ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు. అన్నదాత సుఖీభవకు కూడా అదే రోజు నుంచి శ్రీకారం చుట్టనుండడం, ఇప్పటికే అందుకు కావాల్సిన నిధులు కూడా కేటాయింపులు చేయడం హామీల అమల్లో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఇదే సమయంలో ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో జూన్ 16, 17, 18 తేదీల్లో తలపెట్టిన తిరంగా యాత్రలు, సభలు ప్రజల్లో దేశభక్తిని, సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు చేయూత






చీరాల మే 15 (శ్రీచక్ర) )చీరాల రోటరీ కమ్యూనిటీ హాలు నందు రోటరీ సభ్యుడు దోగుపర్తి వెంకట సురేష్ జన్మదినం సందర్భంగా చీరాల టౌన్ వేటపాలెం చీరాల మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతిలో మొదటి స్థానం సాధించిన18 మంది విద్యార్థులను ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు చేతుల మీదుగా ఎన్.ఆర్.అండ్.పిఎంహైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇచ్చిన రూ.18,000/- లతో కలిపి, ఒక్కొకరిని శాలువాతో సత్కరించి, రూ.1200/- నగదు బహుమతి జ్ఞాపిక ప్రశంసా పత్రం స్వీట్ బాక్స్ నోట్ బుక్స్ జామెంటరీ బాక్స్ మొక్క వీరికి అందజేశారు.పందిళ్ళపల్లి హైస్కూల్ నందు 596 మార్కులు సాధించిన సజ్జా దివ్యశ్రీ కి బండారుపల్లి హేమంత్ కుమార్ కు రూ.11,116/- లు, కొంతమంది స్పాన్సర్ చేసిన డబ్బులు కలిపి రూ.14,432/- లు అందజేశారు. వేటపాలెం బి.బి. హెచ్ లో ఇంటర్ మొదటి సంవత్సరం లో స్టేట్ లో 3 వ ర్యాంక్ సాధించిన తుమ్మలపెంట శ్రీవిష్ణుప్రియకి డి.వి. సురేష్ అందరూ ఇచ్చిన డబ్బులు మొత్తం కలిపి రూ.4,316/- లు వారికి అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్ధనరావు మాట్లాడుతూ సురేష్ కు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో అనేకం చేయాలని విద్యార్థుల చదువుకు చేయూత నివ్వాలని విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, కె.జనార్ధనరావు,బి. హేమంత్ కుమార్,గుర్రం రాఘవరావు, కరణం శ్రీనివాస బాబు, జి.వై.ప్రసాద్,నారాయణమూర్తి, శీరాం రమేష్,డా. బాబూరావు,జాలాది కృష్ణ,పూర్ణా,వీరాంజనేయులు, శ్రీనివాసరావు, నాగరాజు,ఉమామహేశ్వరరావు, రోటరీ,వాకింగ్ సభ్యులు,యోగా సభ్యులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

# మొదటి ఏడాదిలోనే 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం: చీఫ్ విప్ జీవీ

## టిడ్కో ఇళ్ల సముదాయాన్ని పరిశీలించిన చీఫ్ విప్ జీవీ, మక్కెన




వినుకొండ టౌన్ మే 15 (శ్రీచక్ర) రాష్ట్రంలో పేదల కోసం మొదటి ఏడాదిలోనే 5లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పేదలకు అందించే దిశగా ప్రభుత్వ వేగంగా అడుగులు వేస్తోందన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు. పట్టణాల్లో 2లక్షలు, గ్రామాల్లో 3లక్షల ఇళ్లు ఎన్టీఆర్ హౌసింగ్ కింద శరవేగంగా పూర్తి అవుతున్నాయని, త్వరలోనే లబ్దిదారులకు అన్నివసతులతో కూడిన కొత్తఇంటి తాళాలు అంది స్తామన్నారు. వినుకొండ పట్టణంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ పేదలందరికీ న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గృహ నిర్మాణాన్ని పరుగులు తీయిస్తున్నారని తెలిపారు. వినుకొండలో మొత్తం టిడ్కో ఇళ్లను 5 నుంచి 6 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. 720 ఇళ్లు ఇప్పటికే 90% పూర్తయినట్లు తెలిపారు. 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 864 ఇళ్లు పూర్తి చేసి పేదలకి అందిస్తామన్నారు. 300 చ.అ. ఇంటిపై రూ.6.5లక్షలు, 430 చ.అ. ఇంటికి రూ.8.55 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 2లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేయడానికి రూ.7వేల కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. పేదవాడంటే చులకన, నిర్లక్ష్యం కారణంగానే గత వైకాపా ప్రభుత్వం ఇలా కొత్తఇళ్లు కట్టకపోగా, మంజూరైన ఇళ్లను కూడా రద్దు చేసిందని వాపోయారు. అవినీతిలో ముందు, పేదల చేయూతలో వెనకన నిలిచిన వాళ్లు కేంద్రం నిధులు ఇచ్చినా... రాష్ట్రం వాటా ఇవ్వాల్సి వస్తోందని 51వేల టిడ్కోఇళ్లు రద్దు చేశారని మండిపడ్డారు. పైగా జగన్ నిర్వాకం కారణంగా 77వేల 600మందికి ఇళ్లు ఇవ్వకుండానే రుణాలు తీసుకున్నారని, ఈ ఈఎంఐల కట్టలేక పేదలు ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. గత ప్రభుత్వం కట్టని ఆ అప్పు భారం తీర్చేందుకు ఎన్డీయే ప్రభుత్వ వచ్చాక రూ.140కోట్లు తీర్చుతున్నారని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే 50 నుంచి 90శాతం పూర్తి చేసిన ఇళ్లను ఎందుకు పేదలకు ఇవ్వలేకపోయారని నిలదీశారు. ఆ నిర్వాకాలన్నీ సరిచేయడంతో పాటు ఇంకా ఇళ్లు లేని వారికి పట్టణాల్లో 2, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చి ఎన్టీఆర్ కాలనీల నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి టిడ్కో ఇంటిని పూర్తి చేసి తీరుతామన్నారు. గృహ నిర్మాణం లో ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సీ, బీసీలకు రూ. 50వేలు అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. గూడు లేని ప్రతిపేదకు ఇళు అంచాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ, సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలోజీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున్ రావు కమిషనర్, అధికారులు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ ఎమ్మెల్యే జీవికి రైతుల అభినందనలు




వినుకొండ టౌన్ మే 15 (శ్రీచక్ర) పొలాలలో పని చేసుకుంటున్నా ముక్కెళ్ళపాడు రైతులు తమ భూమి తాము సాగు చేసుకోమని తమకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గారికి రైతులు అభినందనలు తెలిపారు.నూజెండ్ల మండలం ముక్కెళ్ళపాడు రెవెన్యూ లో సర్వే నెంబరు 784లో శివాజీ రామాంజనేయులు శివాజీ మారుతీ రావు శివాజీ హనుమంతరావు శివాజీ అరుణ్ కుమార్ సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు, కానీ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆ నెంబరు 1067 గా సర్వేనెంబర్ సబ్ డివిజన్ చేసి ఆన్లైన్ ద్వారా ఎక్కించారు ఇది మిలిటరీ వాళ్ళకి వచ్చింది మీరు ఇక్కడి నుంచి లేచి పోండి మీకు వేరే భూమి ఇస్తామనడనీ తో మేము ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ భూమి వదిలిపోయేది లేదు అని రైతులు జిల్లా కలెక్టర్ గారికి అర్జీ ఇవ్వటం, అంతేగాక స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు తో కలిసి మాట్లాడటంతో ఆయన తాహసిల్దార్ని రైతుల పేరుతో తిరిగి ఆన్లైన్ చేసి, మిలిటరీ వాళ్ళకి వేరే నెంబర్ ఇవ్వాలని తెగేసి తాహ సిల్దార్ కి చెప్పడంతో రైతులు పొలాలలో పనులు చేసుకుంటు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.

# 20వ తారీఖున సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : బూదాల



వినుకొండ మే 15(శ్రీచక్ర) మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి ఇంజనీరింగ్ వాటర్ సెక్షన్ , కరెంటు సెక్షన్ ఆఫీసు సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈనెల 20వ తారీకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గురువారం వినుకొండ మునిసిపాలిటీ ఆఫీసులో పనిచేస్తున్నటువంటి ఇంజనీరింగ్ వర్కర్స్ తో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు గేట్ మీటింగ్ వేయటం జరిగింది. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్ వర్కర్స్ కి చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే మున్సిపాలిటీలో పని చేస్తున్నటువంటి అన్ని కార్మిక శాఖలకు వాళ్ళ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని బూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొండ్రముట్ల సుభాని, కొప్పరపు మల్లికార్జున, పచ్చి గొర్ల ఏసు, మస్తాన్, గాలయ్య, శీను, నాసరయ్య, తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైతు లకు అవగాహన సదస్సు

చీరాల రూరల్ మే15 (శ్రీచక్ర) )చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో పంట సాగుతారు హక్కు పత్రం పై రెవెన్యూ శాఖ , వ్యవసాయ శాఖ సంయుక్త నిర్వహణలో రైతులకు అవగాహన సదస్సు జరిగింది .సదస్సులో అధికారులు మాట్లాడుతూ ఈ కార్డు ఉన్న రైతులు పంట రుణాలు పంట బీమా ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టము మొదలైన ప్రభుత్వ పథకాలు అన్నిటికీ కూడా అర్హులవుతారన్నారు. కౌలు రైతుకు భూమిపై ఎటువంటి స్వాధీన హక్కు , ఇతర హక్కులు పొందలేరన్నారు



# 21 న నిజాంపట్నం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



నిజాంపట్నం మే 15(శ్రీచక్ర) ): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 21వ న నిజాంపట్నం మండల పరిషత్ అభివృద్ధికార్యాల యం లోమండల అధ్యక్షులు అధ్య క్షతన జరుగునున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ బుధవారం 10 గంటలకు నిజాంపట్నంమండల పరిషత్ కార్యాల యంలో అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సంబంధిత శాఖ అధికారులు అందరూ తప్పక హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

## పది ఫలితాల్లో జిల్లా టాపర్ దివ్యశ్రీ కి ఎమ్మెల్యే సత్కారం.

వేటపాలెం మే 15(శ్రీచక్ర) ):ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో జిల్లాటాపర్ గా నిలిచిన సజ్జా దివ్యశ్రీ క ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సన్మానించి నగదు బహుమానం ఇవ్వడం జరిగింది. దివ్యశ్రీ సాధించిన ఈ ఘనతని ఎమ్మెల్యే అభినందించారు. దివ్యశ్రీ జిల్లా మొదటి ర్యాంక్ సాధించినందుకు తల్లిద ండ్రులు ఎంతో సంతోషించారు. అలాగే గ్రామ ప్రజలు వేటపాలెం ప్రజలు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ వేటపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు జాగ్రత్తని పోతురాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రైతు బాంధవుడు సర్ అర్థర్ కాటన్ .కృష్ణ డెల్టాల భగీరథుడు.కార్మిక శాఖ మంత్రి సుభాష్.





రామచంద్రాపురం, మే 15(శ్రీచక్ర) కరువు సీమలను పచ్చని ప్రగతి సీమలుగా మార్చి, నిజమైన రైతు బాంధవుడుగా కీర్తింపబడుతూ జలమే భారతావని బలమని 170 ఏళ్ల క్రితమే చెప్పిన దార్శనికుడు, అపర భగీరథుడు జనరల్ సర్ ఆర్థర్ కాటన్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఈమేరకు గురువారం ఆయన జయంతి పురస్కరించుకుని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. "నిత్య గోదావరీ స్నాన పుణ్యధోయో మహామతిః స్మరామ్యాంగ్లేయదేశీయం, కాటనుం తం భగీరథం" అని పవిత్ర గోదావరి జలాలతో అనుధినం స్నానపానులాచరించ గల పుణ్యఫలాన్ని మాకు ప్రసాదించిన మహానుభావుడు, భగీరథతుల్యుడు, ఆంగ్లదేశీయుడైన కాటన్ దొరను ఉద్దేశించి ఒక వేద పండితుడు చేసిన స్తుతి నేడు గుర్తు చేసారు.ఆంగ్లేయులంటే వ్యతిరేకత ఉన్నరోజుల్లో ఒక భారతీయుడు ఆంగ్లదొరను కొనియాడడమంటే కారణం ఉండితీరాలి. ఆంధ్ర అన్నపూర్ణ అని పిలవబడే ఉభయ గోదావరి జిల్లాలు ఒకప్పుడు నిత్యం క్షామంతో అల్లాడుతూండేవి. అతివృష్టి, అనావృష్టితో జిల్లా వాసులు నాడు మన తాత ముత్తాతలు అనేక మంది మృత్యువాత పడ్డారు. ఆకలికి తమ పిల్లలను సైతం అమ్ముకునే పరిస్తితి ఉండేది 1831-40 సం.మద్యకాలంలో దీనికి పరిష్కారంగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం జనరల్ కాటన్ కు అప్పగించింది. జనరల్ కాటన్ ఉభయ గోదావరి ప్రాంతాన్ని సర్వే చేసి డెల్టాప్రాంత అభివృద్ధితో క్షామాన్ని అరికట్టవచ్చని గోదావరినదిలోతూ, ప్రవాహ వేగాన్ని లెక్కగట్టారు. కాల్వ మార్గాన్ని, భూమటాన్ని, నిర్ణయించారు. రోజుకి సుమారు 15 మైళ్ళు గుర్రంపై తిరిగి ఆనకట్ట నిర్మాణానికి రూ. 475572లు, పంటకాలువల మరమత్తులకు రూ.15 వేలు మంజూరు చేశారు. 1847 ప్రారంభమైన పనులు ఎన్ని ఆటంకాలొచ్చినా ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మాణాన్ని 1882లో పూర్తిచేసారు. కృష్ణనదిపై ఆనకట్ట నిర్మించడంలో, విశాఖ పోర్ట్ నిర్మాణంలో కాటన్మహాశయుడు సేవలను అందించారు. క్షామంలో ఉన్న ఈ ప్రాంతాన్ని వ్యవసాయానికి అనుకూలంగా తీసుకొచ్చిన ఘనత కాటన్కి దక్కుతుంది. తూర్పుగోదావరి జిల్లాలో రైతులు ఖరీఫ్లో 220933 హెక్టర్స్ వరి, సార్వలో 258993 హెక్టర్స్ లో పంటలు సాగు జరుగుతున్నదంటే కాటన్ మహాశయుడు పుణ్యఫలమని ఇక్కడ రైతన్నల విశ్వాసం. అందుకే ఈ ప్రాంత ప్రజలు కాటన్ దొర విగ్రహాలు కట్టి.. పూలమాలలు వేయడమే కాదు పాలాభిషాకాలు, నవ ధాన్యాలతో పూజలు చేస్తారు. సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడుని స్మరించుకుంటూ.. వారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ : డాక్టర్ చప్పిడి.కృష్ణ డెల్టాల రైతు బాంధవుడు..



రామచంద్రపురం, మే 15 (శ్రీచక్ర) ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలకు ఆరాధ్యుడు సర్ ఆర్థర్ కాటన్ అని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . ఈమేరకు గురువారం పెనుగుదురు బ్రిడ్జి వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మ రామ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు అధ్యక్షతన సర్ కాటన్ జయంతి వేడుక నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి పాల్గొని మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలల ఆరాధ్యుడు మన ప్రాంత రైతులందరికీ దైవ సమానులు ఈరోజు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే మన తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో అత్యున్నత స్థానంలో ఉన్నాయి అంటే అది వారి చలువేనని ఎందుకంటే 18వ శతాబ్దంలోనే మన స్థితిగతులను అవగాహన చేసుకుని మనకి చాలా మంచిదని నాడు ఊహించి ధవళేశ్వరం -విజ్జేశ్వరం వద్ద భారీ ఆనకట్ట కట్టడం జరిగింద న్నారు, అలాగే కృష్ణా నదిపై కట్టిన ఆనకట్ట విషయంలో కూడా కూడా ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. బ్రిటిష్ ఆర్మీలో ఉంటూ నీటిపారుదల ఇంజనీరుగా అనేక సేవలందించి 1899లో అయినా పరమపదించారని సుమారు 96 ఏళ్ల పాటు అయినా జీవించారని అన్నారు.మనం ఈరోజు సుభిక్షంగా ఉన్నామంటే సర్దార్ కాటన్ వల్లే అని చెప్పారు. కార్యక్రమంలో దక్షిణ భారత మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఆయన ఎప్పుడూ చిరస్మరణీయుడు అని తెలియజేశారు. జిల్లా క్యాబినెట్ కోశాధికారి కిరణ్ కుమార్ జనసేన నాయకులు గంటా నాని తదితర సభ్యులు పాల్గొన్నారు.



# జగన్నాథగిరిలో పిడుగుపాటుకు కౌలు రైతు మృతి

### పొట్టకూటి కోసం వచ్చి తిరిరాని లోకాలకు

కాజులూరు,మే 15 ( శ్రీచక్ర) గురువారం మధ్యాహ్నం ఉరుములు ,మెరుపులతో కూడిన వర్ష కారణంగా పడిన పిడుగుపాటుకు ఒక కౌలు రైతు మృతి చెందిన సంఘటన గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు కాజులూరు మండలం జగన్నాధగిరి గ్రామ రెవెన్యూ పరిధిలో మధ్యాహ్నం అకస్మికంగా ఉరుములో మెరుపులతో కూడిన వర్షనికి ఒక్కసారిగా ఉన్నట్టుండి పడిన పిడుగు పాటుకు మండల కేంద్రమైన కపిలేశ్వపురం గ్రామానికి చెందిన బుకే బాలకృష్ణ ( 35) మృతి చెందాడు. అయితే బాలకృష్ణ రామచంద్రపురం మండలం కాపవరం గ్రామంలో గత కొంత కాలంగా అత్తవారి ఇంటివద్దే ఉంటున్నాడు.ఈనేపథ్యంలో పెనుమల్ల గ్రామానికి చెందిన సలాది రాంబాబుకి చెందిన 18 కుంచాలు భూమి కౌలుకి తీసుకుని సాగు చేసుకుంటున్నాడు .అయితే పంట కోతకు వచ్చిన సందర్భంగా గురువారం పంట కోత యంత్రంతో కోత కోయించేందుకు తన సాగు చేసుకుంటున్న పొలం వద్దకు వెళ్లాడు. అయితే అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షంరావడంతో వర్షానికి బాలకృష్ణతో పాటు కోత మిషన్ కు సంబంధించిన మరో ఇద్దరు స్థానికంగా గల చెట్టు కింద ఉన్నారు. దీంతో ఆకాశంనుడి భారీ శబ్దాలతో పిడుగులు పడటంతో సమీపంలో పడిన పిడుగుపాటుకు బాలకృష్ణ మృత్యువాత పడ్డాడు. అక్కడే ఉన్న మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో విషయం



తెలుసుకున్న గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ సంఘటనా స్థలాని చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు స్థానిక వీఆర్వో మాచవరపు ఈశ్వరరావు ఫిర్యాదు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు.పొట్టకూటికోసం వచ్చి తిరిగిరాని లోకాలకు.కపిలేశ్వపురం మండలం కపిలేశ్వపురం నుండి పట్టుకోడు కోసం వచ్చి అత్తవారి గ్రామమైన కాపవరంలో నివాస ఉంటూ జీవనం కొనసాగుతున్న బాలకృష్ణ పిడుగుపాటుకు మృతి చెంది తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కాపవరంతో పాటు కాపిలేశ్వపురంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడు భార్యకు చెందిన బంధువులు చాలాకాలం నుండి పెనుమల్ల గ్రామంలో భూములను కౌలుకు తీసుకుని సాగు చేసుకోవడం ఆనవాయితుగా కొనసాగుతున్న తరుణంలో మృతుడు బాలకృష్ణ కూడా కొంత భూమిని రాంబాబు వద్ద కౌలుకు తీసుకుని జీవనం కొనసాగించుకుంటున్నాడు. బాలకృష్ణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలిసిన వీరు కన్నీరు మున్నీరుగా దృశ్యం చూపరులను కంటతడి పెట్టించింది.

# చేనేత సహకార సంఘాల బకాయిలు విడుదల చేయండి

**2018లో చీరాలలో డిక్లరేషన్ ఇచ్చిన జీవోలను అమలుపరచాలి**
**చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికల నిర్వహించాలి**
**ఆఫ్కోని పునరుద్ధరించి జీఎస్టీని తొలగించాలి**
**ప్రతినిధుల బృందం మంత్రి సవితకు వినతి**





రామచంద్రపురం, మే 15 (శ్రీచక్ర)చేనేత సహకార సంఘాలకు ఇప్పటివరకు ఉన్న బకాయిలను చెల్లించి, కార్మికులకు గిట్టుబాటు జరిగే విధంగా వేతనాలు చెల్లించి చేనేత పరిశ్రమను కాపాడాలని లివరే చేనేత సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ దొంతం శెట్టి సత్య ప్రకాష్ పలువురు చేనేత ప్రతినిదుల బృందంతో కలిసి చేనేత , జౌళీశాఖ మంత్రి ఎస్.సవిత ను కోరారు. ఈ మేరకు సత్య ప్రకాష్ విషయాన్ని గురువారం తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం చే విజయవాడలో ఆంధ్ర ప్రదేష్ రాష్ట్ర చేనేత ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చేనేత సహకార సంఘాల సమస్యలు వాటి పరిష్కార మార్గాల నిమిత్తం పలు చర్చలు జరిగాయి.చేనేత,జౌళిశాఖా మంత్రి ఎస్. సవిత అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా లివరి చేనేత సహకార సంఘాల చైర్మన్ దొంతంశెట్టి సత్యప్రకాష్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరపున తన ప్రసంగంలో ప్రభుత్వం నుండి రావలసిన వివిధ పథకాల బాపతు బకాయిలు రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు సుమారు రు. 260 కోట్లు ఉన్నాయని అవి వెంటనే విడుదల చేయాలని కోరారు. చేనేత కార్మికులకు కిట్టుబాటు జరిగే విధంగా వేతనాలు పెంపుదల చేసి పరిశ్రమను కాపాడవలసినదిగా కోరారు.అలాగేసమావేశం అనంతరం చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, 2018 సంవత్సరంలో చీరాల డిక్లరేషన్ క్రింద ఇచ్చిన ఆరు జి.ఓలను అమలు పరచాలని, ఆఫ్కోను పునరుద్ధరించాలని కోరారు . అదేవిధంగా చేనేతపై జి.ఎస్.టి తొలగించాలని ఈసంధర్భంగా కోరారు. ఈచేనేత ప్రతినిధుల బృందంలో దొంతంశెట్టి సత్యప్రకాష్ తోపాటు దొడ్డిపట్ల గణేశ్, వాసా వీర్రాజు, అల్లక రాజు, ఎస్. ధనరాజు, ఎస్. సుబ్రహ్మణ్యం, సి. హెచ్ వీర్రాజు, ఎస్. సత్యన్నారాయణ తదితరులు పాల్గొని మంత్రి సవితకు తమ వెనతులతో కూడిన వినతిపత్రం అందజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 15 (శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంకాలం ఈ నెల 17 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సీ క్యాంప్ రైతు బజార్, ప్రజా వేదిక కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సి క్యాంప్ లో ఉన్న రైతు బజారు లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. ప్రతి షాప్ వద్ద బిన్ లను చేయాలని, నంబర్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే.విధంగా పైన గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పనులు త్వరితగతిన చేయాలని, ఎప్పటికపుడు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అప్డేట్ ఇస్తూ ఉండాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.. మార్కెట్ లోపల, బయట పరిసరాలు , టాయిలెట్ లు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. అనంతరం ధనలక్ష్మి నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర పార్క్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న సందర్భంగా అక్కడ కోడ్ ఏర్పాట్లను పరిశీలించారు..పార్కు లో ప్లాంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అటవీశాఖ అధికారిని ఆదేశించారు.. పార్కు సుందరీకరణ వివరాలను తెలియజేసే విధంగా ఫ్లెక్సీను రూపొందించాలన్నారు. అనంతరం కేంద్రీయ విద్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రజావేదిక ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.. బందోబస్తు, పార్కింగ్, వేదిక తదితర ఏర్పాట్లపై ఎస్పీ, సి ఎం కార్యాలయ అధికారులతో కలిసి చర్చించారు.. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆంధ్రప్రదేశ్ రైతు బజార్ సీఈవో మాధవి లత, మార్కెటింగ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్, కర్నూలు ఆర్డీవో సందీప్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా అధికారులు, నాయకులు తిక్కారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ తో కలిసి కలెక్టర్ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ ను పరిశీలించారు.. ఎయిర్పోర్ట్ లో తగిన కలెక్టర్ ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు..




## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



కర్నూలు, మే 15(శ్రీచక్ర): ఈ నెల 17 కర్నూలు నగరానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను గురువారం జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పరిశీలించారు. రైతు బజార్ పరిసరాల ప్రాంతాలు, సభ మైదాన ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

## కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి స్మశాన సమస్యను పరిష్కరిస్తాం...

### జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు హామీ..

నందికొట్కూరు :=నంద్యాల జిల్లా కలెక్టర్ దృష్టికి పారుమాంచాల దళితుల స్మశాన సమస్య తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు హామీ ఇచ్చారు.నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా గ్రామంలోని ఎస్సీ మాదిగ మాల దళిత కులాల ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా లింగాల నాగరాజు మాట్లాడుతూ గతంలో 100 సంవత్సరాల క్రితం ఎస్సీ దళితులకు ప్రభుత్వం స్మశాన వాటిక కేటాయించిందని జనాభా తక్కువ ఉన్నందున అప్పట్లో ఊరికి చాలా దూరంలో స్మశానం ఉండేదని ఇప్పుడు జనాభా పెరగడం కుటుంబాలు ఇల్లు పెరగడం వలన స్మశానం దగ్గరికి రావడం వలన అక్కడ మనుషులు చనిపోతే భూస్థాపితం చేసుకోవడానికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఎన్నో రోజుల నుండి ఈ సమస్య ఉన్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈ సమస్యను నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు గిత్త జయ సూర్య గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి తెలియజేస్తానని డివిఎంసి మీటింగ్లో కూడా జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వమే స్మశాన వాటికకు స్థలం చర్యలు తీసుకునే విధంగా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# కడప రెడ్డమ్మ పగ తీర్చేసుకున్నారుగా



కడప, మే 15, (న్యూస్ పల్స్)కడప జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి కసి తీర్చుకున్నారు. కడపలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా మాధవి రెడ్డి గెలిచారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ ఆమె నిత్యం వార్తల్లో ఉంటున్నారు. కడప రెడ్డమ్మగా ఆమె దూకుడుతో వ్యవహరిస్తున్న తీరు కొన్ని సార్లు విమర్శలకు ఎదురవుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. మాధవి రెడ్డి కడప జిల్లాలో టీడీపీలో ఫైర్ ఉన్న లీడర్ గా ఎదుగుతున్నారు. కడప జిల్లా వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కావడంతో మాధవీ రెడ్డి కి టీడీపీ కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇస్తుంది. పార్టీ అన్ని రకాలుగా అండగా నిలుస్తుంది. తాజాగా కడప మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించి తన పవర్ ఏంటో మాధవిరెడ్డి చూపించగలిగారువైసీపీకి, సురేష్ బాబుకు సానుభూతి వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే తాను అనుకున్నది సాధించడంలో మాధవి రెడ్డి ముందున్నారని మాత్రం చెప్పాలి. తాను శపథం చేసినట్లుగానే తనకు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో వేదికపై కుర్చీ ఇవ్వనందుకు చివరకు మేయర్ కుర్చీనే లాగేశారు. మున్సిపల్ నిబంధనలను అడ్డుపెట్టి మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించారు. మేయర్ సురేష్ బాబు తన కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులు అప్పగించారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా కడప మేయర్ సురేష్ బాబుపై వేటు వేసింది. దీంతో ఆయన కుర్చీ ఇవ్వనందుకు తన కుర్చీనే కోల్పోవాల్సి వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలోనూ తెలుగుదేశం పార్టీ ఏడు నియోజకవర్గాల్లో గెలిచింది. పది శాసనసభ నియోజకవర్గాలున్న కడప జిల్లాలో తొలిసారి కూటమి పార్టీలకు ఇంతటి పెద్ద స్థాయిలో విజయం లభించింది. గతంలో ఇన్ని స్థానాలను టీడీపీ ఎప్పుడూ గెలవలేదు. మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని సత్తా చాటింది.యితే కడప నియోజకవర్గంలో 1999లో గెలిచిన తర్వాత మళ్లీ టీడీపీ గెలిచింది 2024 లోనే. 1999 తర్వాత ఇక టీడీపీ అక్కడ గెలవలేదు. అంటే దాదాపు రెండున్నర దశాబ్దం కడప నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరలేదనే చెప్పాలి. ఈసారి మాత్రం మాధవి రెడ్డి గెలిచి తన సత్తాను చాటారు. దీంతో ఆమెకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా అది సాధ్యం కాలేదు.మాధవి రెడ్డి భర్త కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి. తొలి నుంచి ఆయన కుటుంబం టీడీపీలోనే కొనసాగుతుంది. ఆర్థికంగా, సామాజికవర్గం బలమైన కుటుంబంగా పేరుంది. జగన్ సొంత జిల్లాలో అదీ కడపలో గెలవలేకపోయినా పార్టీ జెండాను రెడ్డప్పగారి కుటుంబం వదిలి పెట్టలేదు. ఈసారి మాత్రం తన సతీమణి మాధవరెడ్డికి టిక్కెట్ తెప్పుకుని మరీ గెలిపించుకున్నారు. మాధవి రెడ్డి గెలిచిన దగ్గర నుంచి స్పీడ్ గానే ఉన్నారు. కార్పొరేషన్ లో కుర్చీ కోసం చేస్తున్న గలాటా కూడా కొంత కాంట్రవర్సీగా మారినా ఆమె వెనక్కు తగ్గలేదు. కార్పొరేషన్ సమావేశంలోనే మాధవి రెడ్డి శపథం చేశారు. తనకు వేదికపై కుర్చీ వేయని నువ్వు కుర్చీలో ఉలా ఉంటావో చూస్తానంటూ వెళ్లిపోయారు. అనుకున్నట్లే మాధవి రెడ్డి అనుకున్నది సాధించారు. మేయర్ ను సురేష్ బాబును ప్రభుత్వం తొలగించింది. మున్సిపల్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి తమ బంధువులకు కాంట్రాక్టు పనులకు అప్పగించారన్న ఆరోపణలపై కడప మేయర్ సురేష్ బాబును ఆ పదవి నుంచి తొలగించింది. మున్సిపల్ చట్టాలను ఉల్లంఘించారని విచారణలో తేలిందని మున్సిపల్ శాఖ తెలిపింది.దీనిపై నోటీసులు ఇచ్చిన మున్సిపల్ శాఖ విచారణకు హాజరు కావాలని కోరింది. నిన్న సురేష్ బాబు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ శాఖ కార్యదర్శి ఎదుటహాజరయ్యారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులకు అప్పగించారన్న ఆరోపణలపై ఆయనను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం సురేష్ బాబుపై అనర్హతవేటు వేసింది.

## బుగ్గన పార్టీ మారుతున్నారా..



కర్నూలు మే 15, (న్యూస్ పల్స్)వైసీపీ ప్రభుత్వంలో తిరుగులేని స్థాయిలో చక్రం తిప్పిన ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వినిపించడం లేదు. 2024 ఎన్నికలలో బుగ్గన పరాజయం పాలయ్యారు. కర్నూలు జిల్లా డోన్ లో తెలుగుదేశం అభ్యర్థి కోట్ల విజయం సాధించారు. డోన్ లో తెలుగుదేశం జెండా ఎగరడం పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి. చంద్రబాబు వ్యూహం ఫలించి కోట్ల విజయం సాధించారు. బుగ్గన పరాజయం పాలయ్యారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు ఆర్థిక మంత్రిగా చక్రం తిప్పి, ఐదేళ్లూ వరుసగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన బుగ్గన ఆ ఓటమితో డోన్ లో అడ్రస్ లేకుండా పోయారు. అపర మేధావిలా అసెంబ్లీ లో వ్యవహరించిన ఆయన ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో తన వ్యాపార వ్యవహారాల కోసం జగన్‌కి హ్యాండ్ ఇచ్చే ఆలోచన చేస్తున్నారంట. అయితే కూటమి పార్టీలు నో ఎంట్రీ బోర్డు పెట్టడంతో ఏం చేయాలో తోచక అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారన్న టాక్ నడుస్తోంది.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ రాజకీయం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. గతంలో ఈ సెగ్మెంట్ లో ప్రస్తుతం తెలుగుదేశంలో ఉన్న కేఈ, కోట్ల కుటుంబాలే ప్రత్యర్థులుగా కొనసాగాయి. 1978 నుంచి 2009 వరకు ఆ రెండు ఫ్యామిలీ మధ్యే ఎలక్షన్ వార్ నడుస్తూ వచ్చింది. 2014లో వైసీపీ నుంచి ఎంట్రీ ఇచ్చిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనూహ్యంగా కేఈ కృష్ణమూర్తిపై గెలుపొందారు. రెండోసారి కూడా గెలిచిన బుగ్గన ఆర్థిక మంత్రిగా అయిదేళు చక్రం తిప్పారు రాజకీయ ప్రత్యర్థులైన దిగ్గజ కుటుంబాలు కేఈ, కోట్ల కుటుంబాలు గత ఎన్నికల సమయానికి ఒకే గూటి కిందకు చేరడం, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో బుగ్గనకు ఘోర పరాజయం తప్పలేదు. అదీ కాక నియోజకవర్గానికి అందుబాటులో ఉండకుండా అసెంబ్లీలో పిట్టకథలు చెప్తూ గడిపేసిన బుగ్గనపై డోన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ ఓటమి తర్వాత బుగ్గన డోన్ వాసులకు నల్లపూసై పోయారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన అక్రమాలపై కూటమి సర్కారు దృష్టి సారిస్తోందన్న ప్రచారంతో భయపడి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులను, వారి వ్యాపారాలను టార్గెట్ చేస్తూ బుగ్గన వేధింపులకు గురి చేశారన్న ఆరోపణలున్నాయి. అదే విధంగా బుగ్గనను ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఎప్పుడూ రాలేదు, అమరావతి, ఢిల్లీలోనే ఎక్కువ సమయం గడుపుతూ నియోజకవర్గంలో ప్రజలకు దూరమయ్యారు. అంతేగాక సొంత పార్టీ కేడర్‌ను కూడా బుగ్గన పట్టించుకోలేదని టాక్. వాటికి తోడు సొంత మండలం బేతంచెర్లలోనే బుగ్గన తీవ్రస్థాయిలో అరాచకాలకు పాల్పడ్డారంట. ప్రస్తుతం కేసుల భయం వెంటాడుతుండటంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వైసీపీని వీడి జగన్‌కు హ్యాండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారంట. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ తిరిగి అక్కడి పెద్దలతో అంతో ఇంతో పరిచయాలు పెంచుకున్న ఆయన.. బీజేపీలో చేరడానికి వారితో మంతనాలు సాగిస్తున్నారంట. అందుకే ఆయన వైసీపీ కార్యక్రమాల్లో కూడా కనిపించడం లేదనీ, ఎక్కువ టైమ్ ఢిల్లీలోనే గడుపుతున్నారని బుగ్గన అనుచరులు చెప్పుకుంటున్నారంట. బీజేపీలో చేరడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాల సంగతి తెలిసి డోన్ కూటమి నేతలు తమ అధిష్టానాలపై తీవ్ర ఒత్తిడి తెచ్చారంట. దాంతో బుగ్గనకు కూటమి పార్టీల్లో ఎంట్రీకి డోర్స్ క్లోజ్ అయిపోయారంటున్నారు.

# చెవిరెడ్డి భాస్కరరెడ్డి గాయబ్...

తిరుపతి, మే 15, (న్యూస్ పల్స్) వైసీపీలో కీలక నేతగా వెలుగొందిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అధికారంలో ఉన్నంత కాలం తెగ దూకుడు ప్రదర్శించారు. అలాంటి ఫైర్‌బ్రాండ్ కనీళ్లు పెట్టుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. తన స్వగ్రామం తుమ్మలగుంట ఆత్మీయసభలో మీకు అన్ని చేశాను, కాని మీరు నా కొడుకును ఓడించారంటూ తన మనోవేదన వెళ్లగక్కిన సందర్భంలో ఆయన కళ్లు చెమర్చాయి. గత 11 నెలలుగా గ్రామస్తులలో ఎలాంటి సమావేశాలు పెట్టని అయన తాజాగా ఉన్నట్లుండి మీటింగ్ పెట్టారు. అసలు చెవిరెడ్డి ఎందుకు అంత అత్యవసరంగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారనేది చర్చనీయాంశంగా మారింది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో వైసిపి కీలక నాయకుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంటే తెలియని వారుండరు. జగన్ ప్రభుత్వంలో తుడా ఛైర్మన్‌గా వ్యవహరించిన ఆయన మంత్రి పదవి దక్కించుకోలేక పోయినప్పటికీ.. చాలా మంది మంత్రుల కంటే ఎక్కువగానే చెలాయించారు. జగన్‌కు అత్యంత సన్నిహితుడైన చెవిరెడ్డి ఏకంగా తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌లో తిరుమల దేవాలయ సెట్ వేయించి తన నాయకుడితో ఉగాది వేడుకలు నిర్వహింప చేసి తన వీరవిధేయత చాటుకుని విమర్శల పాలయ్యారు.2014లో టీడీపీలోని అనైక్యతతో చంద్రగిరిలో సొంత సామాజికవర్గం గల్లా అరుణకుమారిని వ్యతిరేకించడంతో చెవిరెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత 2019లో జగన్ గాలిలో సునాయాస విజయం సాధించారు. అయితే మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గంలో పట్టు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గం వ్యాప్తంగా పండుగలకు తాయిలాలు పంచడంతో పాటు ఇంటింటికి శుభాకాంక్షలు వెళ్ళేవి. దానికి తోడు వాలంటీర్ వ్యవస్థ రాక ముందే తానే నియోజకవర్గంలో అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకుని మంత్రాంగం సాగించారు. అలా అన్నీ కలిసి వచ్చి 2019లోఆయన భారీ మెజార్టీతో గెలవగలిగారు.ఎన్నికల తర్వాత శాసన సభ విప్‌తో పాటు తుడా ఛైర్మన్ పదవి కూడా అయనకే దక్కింది. తుడా పదవిని అడ్డంపెట్టుకుని చెవిరెడ్డి పెద్ద తతంగమే నడిపారు. తన గ్రామ సమీపంలోని తుమ్మలగుంట చెరువును సగానికిపైగా పూడ్పించి.. తుడా నుంచి 60 కోట్లు పైగా ఖర్చు పెట్టి అత్యాధునిక వాకింగ్ ట్రాక్‌తో పాటు, అనేక విధాలుగా అభివృద్ధి చేసారు. చెరువును పూడుస్తున్నా చెవిరెడ్డి హవా చూస్తూ ఇరిగేషన్ శాఖ వారు నోరెత్తలేకపోయారంటారు. తుడా పరిధిలో ఇష్టా రాజ్యంగా బెంచీల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి, ఆ బల్లలపై తన పేరు వేయించుకుని చెవిరెడ్డి చేసిన ప్రచార అర్భాటం ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానుతూనే ఉంది. దానికి తోడు రహదారులకు సైతం వైఎస్‌తో పాటు తన పేరు పెట్టుకున్న ఘనత ఆయనది. తుడా అనేది కేవలం చంద్రగిరి నియోజకవర్గం వరకే అన్నట్లు పాలన సాగించారు. తుడా నిధులతో సొంత సర్వే టీములకు, వ్యక్తిగత సిబ్బందికి జీతాలు ఇప్పించుకున్నారన్న ఆరోపణలున్నాయి. వాటితో పాటు అనేక రకాలుగా తుడా నిధులు దుర్వినియోగం చేశారన్న అభియోగాలున్నాయి.తుడా నిధులతో తుమ్మల గుంట చెరువులో ఏర్పాటు చేసిన పార్కుపై ఇప్పటికీ వివాదాలు నడు స్తున్నాయి. పూర్వం చెరువు ఏలాగుందో అలా ఉంచాలని చాలామంది గ్రీన్ ట్రిబ్యునల్‌కువెళ్ళారు. ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్ అదేశాలతో అవిలాల చెరువును యాధావిధిగా ఉంచడానికి టీటీడీ ఇరిగేషన్ శాఖ అందులో ఉన్న నిర్మాణాలు తొలగిస్తోంది. ఇదే పరిస్థితి తుమ్మల గుంట చెరువులో ఏర్పాటు చేసిన పార్క్‌కు కూడా పట్టే కాలం దగ్గరలో ఉందని అంటున్నారుఎన్నికలలో ఎంపీగా ఒంగోలు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరిలో తన కూమారుడు మోహిత్ రెడ్డిని అభ్యర్థిగా రంగంలో దించారు. మోహిత్ భారీ తేడాతో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు పలు కేసులు, వివాదాలు చెవిరెడ్డిని చుట్టుముడుతున్నాయి. ఓటర్ల జాబితా తయారీలో అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే పులివర్తి నాని ఫిర్యాదుతో సీఐడీ కేసులు పెట్టి విచారిస్తోంది. తుడా నిధల అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్నది. దాంతో పాటు పోలింగ్ తర్వాత పులివర్తి నానిపై పద్మావతి మహిళా యూనివర్సిటిలో జరిగిన దాడికి సంబంధించి హత్యాయత్నం కేసుల విచారణ సాగుతోంది.వాటితో పాటు తుమ్మలగుంట చెరువులో ఉన్న పార్క్‌ను ఇప్పటి వరకు చెవిరెడ్డి తన సొంత ఆస్తిలా భావిస్తూ వచ్చారు.. ఇప్పుడు దాన్ని తుడా నిర్వహణలో తీసుకోవాలని పై స్థాయిలో నిర్ణయం తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో పావులు కదపడం మొదలు పెట్టారంట. గ్రామంలోని వారందరితో అత్యవసర ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మరీ తాను అందర్నీ బిడ్డల కంటే ఎక్కువగా చూసుకున్నా, తన బిడ్డని ఓడించారంటూ సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేశారంట. దాంతో పాటు పార్క్‌ను తుడా నిర్వహిస్తే దారుణంగా మారిపోతుందని దాని కోసం పోరాటం సాగిద్దామని పిలుపు నివ్వడం హాస్యాస్పదంగా మారింది. పార్క్ కట్టిన చెరువు ఇరిగేషన్ శాఖది, అయితే నిధులు తుడావి అయినప్పుడు నిర్వహణ అవి చేయాలి కానీ తన పరిధిలో ఉంచుకోవాలని ప్రయత్నించడంపై విమర్శలు వస్తున్నాయి. మొత్తం మీద సొంత అస్తి కోల్పోతున్నట్లు చెవిరెడ్డి తెగ ఇదై పోతున్నారని అందరూ సెటైర్లు విసురుతున్నారు. పక్కనున్న హాథీరాంజీ మఠం ౕ సరికి నొప్పి తెలుస్తోందని గ్రామస్తులు దెప్పిపొడుస్తున్నారు. మొత్తం మీద చెవిరెడ్డి కన్నీటి ఎపిసోడ్ ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## క్లైమాక్స్ కు చేరిన లడ్డూ కల్తీ కేసు

విజయవాడ, మే 15, లడ్డూ ప్రసాదం కల్తీ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు పెంచింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి మరీ దర్యాప్తు చేస్తున్న సంగతితెలిసిందే. సిట్ దర్యాప్తులో భాగంగా నెయ్యి సరఫరాకు తిరుమల తిరుపతి దేవస్థానం టెండర్ దక్కించుకున్న తమిళనాడు రాష్ట్రం దిండుగల్ కు చెందిన ఏఆర్ డైరీ నెయ్యి సరఫరా చేయలేదని తేలింది. మరి ఏం జరిగింది అంటే.. నెయ్యి ని ఉత్తరాఖండ్ రూర్కీలోని బోలేబాబ డైరీ నుంచి కొనుగోలు చేసి తిరుపతి జిల్లా లోని వైష్ణవి డైరీకి తరలించారు. అక్కడ ఏఆర్ డైరీ సీల్ వేసి టీటీడీకి సరఫరా చేశారు. ఈ విషయం దర్యాప్తులో తేలడంతో సిట్ అధికారులు నెల్లూరులోని ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అసలు శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలుత ప్రకటించారు. ఒక సభలో ఆయన జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని ప్రకటించారు. హిందువులు ఆరాధ్యదైవం అయిన తిరుమల వేంకటేశ్వరస్వామి. ఈ శ్రీవారి దర్శన భాగ్యం అదృష్టంగా భక్తులు భావిస్తారు. అంతే అదృష్టంగా తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. అందుకే స్వామి వారి లడ్డూ ప్రసాదం భక్తులకు అత్యంత ప్రీతిపాత్రం అయ్యింది. స్వామి వారి దర్శనం లేకపోయినా లడ్డూ ప్రసాదం లభిస్తే స్వామి వారి దయ ఉన్నట్లేనని భావిస్తారు. అలాంటి ప్రసాదం అపవిత్రం చేస్తూ జగన్ హయాంలో లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ అయిందని? రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సభా ముఖంగా ప్రకటించారు. చంద్రబాబు ప్రకటన అప్పట్లో సంచలనం సృష్టించింది. తెలుగుదశం కూటమి పార్టీలూ, వైసీపీల మధ్య మాటల యుద్ధమే జరిగింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసింది.అయితే ఈ కేసులో సిట్ దర్యాప్తుపై సందేహాలు వ్యక్తమౌతూ దాఖలైన పిటిషన్ ను విచారణకు స్వీకరించి.. ప్రత్యేక దర్యాప్తు బృందం సీబీఐ ఆధ్వర్యంలో జరగాల్సిందేనని ఆదేశించిన సుప్రీం కోర్టు కొత్త సిట్ ను ఏర్పాటు చేసింది. ఇప్పుడా ప్రత్యేక సిట్ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది.

## స్విమ్స్ కు పూర్తి స్థాయి సౌకర్యాలు

తిరుపతి, మే 15, తిరుపతి స్విమ్స్‌లో వైద్య సేవలను మరింత ఉన్నతంగా అందించేందుకు టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో చర్యలు చేపట్టారు. బుధవారం జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో, మాజీ టిటిడి ఈవో ఐవి సుబ్బరావు అధ్యక్షతన ఏర్పాటైన ఎక్స్‌పర్ట్ కమిటీ సమర్పించిన నివేదికపై చర్చించారు. ఈ నివేదికలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు, నిధుల సేకరణ, వైద్య నిపుణుల సేవలు వంటి అంశాలపై సిఫార్సులు ఉన్నాయి. ఈ నివేదికను టిటిడి బోర్డులో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఛైర్మెన్ తెలిపారు.శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నడిచే ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థ. స్విమ్స్ ఆస్పత్రి ద్వారా ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. 2021లో స్విమ్స్ ఆస్పత్రిని టీటీడీ తన నియంత్రణలోకి తీసుకుంది. మరోవైపు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బుధవారం స్విమ్స్ సమావేశ మందిరంలో జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ ఛైర్మన్ స్విమ్స్ ఆస్పత్రిలో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఇందుకోసం మాజీ టీటీడీ ఈవో ఐవీ సుబ్బారావు నేతృత్వంలో నిపుణుల కమిటీ వేశామని.. ఈ నిపుణుల కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించిందని బీఆర్ నాయుడు తెలిపారు.నిపుణుల కమిటీ అందించిన నివేదిక ఆధారంగా స్విమ్స్ ఆస్పత్రిలో మౌళిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు చేపట్టనున్నట్లు టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. మరింత ఉన్నతంగా వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణుల సేవలు, నిధుల సేకరణ అంశాల గురించి కూడా నిపుణుల కమిటీ పలు సూచనలు చేసిందని.. ఈ నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు. మరోవైపు స్విమ్స్ ఆసుపత్రికి టీటీడీ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. ఏటా టీటీడీ నుంచి స్విమ్స్ ఆస్పత్రికి రూ. 60 కోట్ల గ్రాంట్ అందించటంతో పాటుగా.. ఎంప్లాయిస్ హెల్క్ స్కీం, ప్రాణదాన ట్రస్ట్ , వివిధ రకాల ట్రస్టుల ద్వారా రూ. 100 కోట్లకుపైగా మద్దతుగా అందిస్తున్నామని వివరించారు.స్విమ్స్ ఆస్పత్రిలో ఏడాదికి 18,000 సర్జరీలు జరుగుతుంటాయని.. 4.50 లక్షల మందికి పైగా ఔట్ పేషంట్లు, 47 వేలమంది ఇన్‌పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు వివరించారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పేదలే అత్యధికంగా ఉన్నారని.. భవిష్యత్ తరాలకు సరిపడేలా ప్లాన్ ప్రకారం స్విమ్స్ ఆస్పత్రిలో నూతన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అంకాలజీ , చిన్న పిల్లల ఆరోగ్యం కోసం నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు.మరోవైపు స్విమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో నిర్మితమవుతున్న క్యాన్సర్ భవనాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అంతకుముందు పరిశీలించారు. 391 పడకల సామర్థ్యంతో ఈ క్యాన్సర్ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో 5 ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న పలువురు రోగులతో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ముచ్చటించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు

## వైజాగ్ లో హోం స్టే

విశాఖపట్టణం, మే 15, ( విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు హోమ్ స్టే సౌకర్యాన్ని కల్పించాలని అధికారులు నిర్ణయించారు. కనీసం ఒక గది నుంచి ఆరు గదుల వరకూ అన్ని వసతులతో పర్యాటకులకు అందించగలిగేవారు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు 'ఇంటిలో ఆతిథ్యం' ఇవ్వాలనుకునేవారు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని పర్యాటక శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఎవరికైనా సొంత ఇల్లు/విల్లా/అపార్టుమెంట్ ఫ్లాట్ ఉండి, వాటిని పర్యాటకులకు రోజువారీ పద్ధతిలో అద్దెకు ఇవ్వడానికి ఆసక్తి ఉంటే పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖాధికారిణి జె.మాధవి సూచించారు. పర్యాటకులకు అన్ని ప్రాంతాల్లోను హోటళ్లలో గదులు లభించవు. అలాగే తినడానికి ఆహారం కూడా దొరకదు. చాలామంది పర్యాటకులు స్థానికంగా లభించే ఆహార పదార్థాలను రుచి చూడాలనుకుంటారు. అక్కడి మనుషులతో మాట్లాడి, సంస్కృతీ సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, దుస్తులు, స్థానిక కళల గురించి తెలుసుకోవాలనుకుంటారు. ఇవన్నీ సాధారణ హోటళ్లలో లభించవు. అటువంటి అభిరుచి కలిగిన వారికి స్థానిక విధానంలో 'వసతి సౌకర్యాలు' కల్పించడాన్ని 'హోమ్ స్టే'గా వ్యవహరిస్తున్నారు.కేరళతో పాటు కశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాలతో పాటు మలేషియా వంటి దేశాల్లో, గిరిజన ప్రాంతాల్లో ఈ హోమ్ స్టే బాగా ఆదరణ పొందింది. దీనివల్ల స్థానికులకు కూడా ఉపాధి లభిస్తోంది. వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రచారం పెరుగుతోంది. ప్రభుత్వాలపై ఒత్తిడి తగ్గుతోంది. రాష్ట్రాలకు వచ్చే పర్యాటకులకు అవసమైనన్ని గదులు పర్యాటక, ప్రైవేటు సంస్థలు సమకూర్చలేకపోతున్నాయి. ఈ హోమ్ స్టే వల్ల పర్యాటకంగా డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో స్థానికులే వారి గృహాలను అందంగా అలంకరించి, వాణిజ్య ధరల కంటే తక్కువకే వసతి కల్పించడం, ఇంట్లో వండిన ఆహార పదార్థాలను ఆప్యాయంగా వడ్డించడం వల్ల పర్యాటకుల సంతృప్తి శాతం పెరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం దీనిని నూతన పర్యాటక పాలసీలో చేర్చింది. కనీసం ఒక గది నుంచి ఆరు గదుల వరకు అన్ని వసతులతో పర్యాటకులకు అందించగలిగేవారు పేర్లు నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ (ఏపీటీఏ) వెబ్‌సైట్‌లో ఎవరికి వారే వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు 0891-2754716 నంబరులో సంప్రతించాలని జె.మాధవి సూచించారు. కొద్ది రోజులు గడిచాక ఆసక్తి కలిగిన వారిని పిలిచి అవగాహన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. విధి విధానాలు తెలియజేస్తామని, ే అక్కడి హోమ్ స్టేను ఎంపిక చేసుకుంటారని వివరించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## మేము ప్రాణ స్నేహితులం కాదు.. పోటీదారులం మాత్రమే..!

ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా ఈ సీజన్‌లో బిజీబిజీగా గడుపుతున్నాడు. ప్రస్తుతం దోహాలోని డైమండ్ లీగ్‌లో పోటీపడుతున్న నీరజ్.. త్వరలోనే పోలాండ్‌లో బరిలోకి దిగనున్నాడు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రికత్తల కారణంగా అర్షద్ నదీమ్ తో మునపటిలా సన్నిహితంగా ఉండబోనని స్పష్టం చేశాడీ బడిసె వీరుడు. గురువారం మీడియాతో మాట్లాడుతూ తాను, పాక్ జావెలిన్ త్రోయర్ నదీమ్ ప్రాణ స్నేహితులం కాదని.. పోటీదారులం మాత్రమేనని చెప్పాడు.'మీరు అనుకుంటున్నట్టుగా నేను, నదీమ్ ప్రాణ స్నేహితులం కాదు. ఈమధ్య ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల తర్వాత చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇకపై నేను నదీమ్‌తో ఫ్రెండ్లీగా ఉండను. ఈ విషయాన్ని నేను మరోసారి మీకు స్పష్టం చేస్తున్నా. అయితే.. నాతో గౌరవంగా మాట్లాడే వాళ్లతో నేను అలానే వ్యవహరిస్తాను. అథ్లెట్లుగా ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం అంతే. నాకు ప్రపంచవ్యాప్తంగా మంచి స్నేహితులు ఉన్నారు.వాళ్లంతా తమ దేశానికి పతకం సాధించాలనే కసితో పోటీ పడుతుంటారు. నేను కూడా అంతే' అని నీరజ్ వెల్లడించాడు. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతల సమయంలో కొందరు నీరజ్, అతడి కుటుంబాన్ని విమర్శించిన విషయం తెలిసిందే. నీరజ్ చోప్రా క్లాసిక్ టోర్నమెంట్‌లో పాల్గొనాల్సిందిగా నదీమ్‌కు ఆహ్వానం పంపడమే అందుకు కారణం. దాంతో, తమను లక్ష్యంగా చేసుకున్న ట్రోలర్స్‌కు చోప్రా గట్టిగానే కౌంటర్ ఇచ్చాడు. తాను రెండు ఒలింపిక్స్ పతకాలతో దేశం గర్వపడేలా చేశానని, తన దేశభక్తిని శంకించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు.పారిస్ ఒలింపిక్స్‌లో నీరజ్ రజతం గెలుపొందగా.. నదీమ్ 90 మీటర్ల దూరం ఈటెను విసిరి పసిడి పతకం సాధించాడు. దాంతో, టోక్యోలో స్వర్ణంతో మెరిసిన నీరజ్.. ఈసారి రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఆ సమయంలో అతడి తల్లి సరోజ్ దేవి (రాజీతీనీతీ ఆవలతి) తనకు నదీమ్ కూడా బిడ్డతో సమానమే అని చెప్పింది. పాక్ అథ్లెట్ అమ్మ రజియా పర్వీన్ సైతం కూడా నీరజ్, నదీమ్‌ల స్నేహాన్ని ప్రశంసించింది. దాయాది దేశానికి ఇద్దరు అథ్లెట్లు సోదరభావంతో మెలగడం క్రీడా స్ఫూర్తికి సంకేతమని పలువురు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.



## అతడి రాక మరింత ఆలస్యం.. ఢిల్లీకి బౌలింగ్ కష్టాలు తప్పవా..!

ప్లే ఆఫ్స్ బరిలో నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు బౌలింగ్ కష్టాలు తప్పేలా లేవు. ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ లీగ్ మ్యాచ్‌లకు దూరం అయ్యే అవకాశముంది. అయినా సరే ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఉన్నాడనే భరోసాతో ఉన్న ఢిల్లీకి పెద్ద షాక్. ఈ స్పీడ్‌స్టర్ భారత్‌కు రావడం మరింత ఆలస్యం కానుంది. అతడికి బంగ్లాదేశ్ క్రికెట్ దేశ బోర్డు ఇంకా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఔొఅ) ఇంకా ఇవ్వలేదు.ప్రస్తుతం ముస్తాఫిజుర్ బంగ్లాదేశ్ జట్టుతో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(జంఇ)లో ఉన్నాడు. యూఏఈ, పాకిస్థాన్, బంగ్లా మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ మే 17 నుంచి జరుగనుంది. దాంతో, ముస్తాఫిజుర్‌కు వాళ్ల బోర్డు ఎన్‌ఓసీ ఇస్తుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. అయితే.. బీసీసీఐతో మాట్లాడించి బంగ్లా క్రికెట్ పెద్దలను ఒప్పించాలని ఢిల్లీ యాజమాన్యం భావిస్తోంది. అదే జరిగితే.. ముస్తాఫిజుర్‌కు ఎన్‌ఓసీ త్వరగానే రావచ్చని సమాచారం.ఐపీఎల్ వారం పాటు వాయిదా పడడంతో స్వదేశం వెళ్లిన యువ హిట్టర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ తదుపరి మ్యాచ్‌లకు భారత్ రావడం లేదు. దాంతో, అతడి స్థానంలో ముస్తాఫిజుర్‌తో ఢిల్లీ ఫ్రాంచైజీ ఒప్పందం చేసుకుంది. దాంతో, రెండేళ్ల తర్వాత ముస్తాఫిజుర్ ఢిల్లీ స్క్వాడ్‌లో కలువనున్నాడు. ఒకవేళ ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ కూడా ఐపీఎల్‌కు దూరమైతే.. అతడి స్థానాన్ని ముస్తాఫిజుర్ భర్తీ చేయడం ఖాయం.ముస్తాఫిజుర్ 2016లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 2022, 2023 సీజన్లలో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించాడు. 8 మ్యాచుల్లో 7.62 ఎకానమీతో 8 వికెట్లు తీశాడు. సీఎస్కేకు కూడా ఆడిన అనుభవం ముస్తాఫిజుర్‌కు ఉంది. ఐపీఎల్‌లో మొత్తంగా ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ 38 మ్యాచులు ఆడి.. 38 వికెట్లు పడగొట్టాడు.పద్దెనిమిదో సీజన్‌లో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ ప్రస్తుతం 6 విజయాలతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే తదుపరి మ్యాచుల్లో కచ్చితంగా గెలవాలి. మే 18న గుజరాత్ టైటాన్స్, మే 21న ముంబై ఇండియన్స్, మే 24న పంజాబ్ కింగ్స్‌తో అక్షర్ సేన తలపడనుంది. ఈ మూడింటా గెలిస్తే.. ఢిల్లీ ఖాతాలో 19 పాయింట్లు ఉంటాయి. మే 9న పంజాబ్‌తో మ్యాచ్ రద్దు కావడంతో ఒక పాయింట్ ఢిల్లీకి వస్తుంది. అప్పుడు 20 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరడం ఖాయం.




## ఫ్రాంచైజీలకు ఊరటనిచ్చిన బీసీసీఐ..! నిబంధనల సడలింపునకు ఓకే..!

ఢిల్లీ: మరో రెండు రోజుల్లో పునఃప్రారంభం కానున్న ఐపీఎల్-18లో పలు జట్లకు విదేశీ ఆటగాళ్ల రాకపై అనిశ్చితి కొనసాగుతున్న వేళ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఫ్రాంచైజీలకు స్వల్ప ఊరటనిచ్చింది. అందుబాటులో లేని విదేశీ ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేసుకోవడానికి గాను టెంపరరీ రిప్లేస్‌మెంట్స్‌కు ఆమోదముద్ర వేసింది. దీని ప్రకారం ఆయా జట్లు ఫారెన్ ప్లేయర్స్ స్థానాన్ని తక్షణమే మరో ప్లేయర్‌తో భర్తీ చేసుకోవచ్చు. దీని ప్రకారమే ఢిల్లీ క్యాపిటల్స్.. ఈ సీజన్‌కు దూరమైన ఆస్ట్రేలియా ఆటగాడు జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ స్థానంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టులోకి తీసుకుంది. అయితే ఈ రిప్లేస్‌మెంట్స్ మాత్రం తాత్కాలికం. వచ్చే ఏడాది జరుగబోయే ఐపీఎల్ మినీ వేలంలో ఈ ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి ఆ జట్లకు అవకాశం లేదు. వీళ్లు మినీ వేలంలో పాల్గొనవచ్చునని ఐపీఎల్ సీవోవో హేమంగ్ అమిన్ ఫ్రాంచైజీలకు సూచించాడు.స్వదేశాలకు వెళ్లినవారిలో ఎవరు తిరిగొస్తారు? అన్నదానిపై ఆందోళనపడ్డ ఫ్రాంచైజీలు.. ఆస్ట్రేలియాకు చెందిన పలువురు (స్టార్క్, హాజిల్‌వుడ్) మినహా మిగిలిన దేశాల ఆటగాళ్లంతా తిరిగి రావడానికి సంసిద్ధత వ్యక్తం చేయడంతో ఊపిరి పీల్చుకున్నాయి. బుధవారం పలువురు విదేశీ ఆటగాళ్లు ఫ్రాంచైజీలతో చేరగా శుక్ర, శనివారం నాటికి మిగిలినవారూ ఆయా జట్లతో కలిసే అవకాశముంది. అయితే ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్ల ఆటగాళ్లు మాత్రం లీగ్ దశ ముగియగానే మళ్లీ బ్యాగులు సర్దుకోనున్నారు. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ సందర్భంగా ఇంగ్లండ్ ప్లేయర్లు, ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం దక్షిణాఫ్రికా ఆటగాళ్లు ప్లేఆఫ్స్‌కు అందుబాటులో ఉండబోమని ఫ్రాంచైజీలకు తేల్చి చెప్పినట్టు సమాచారం. ఆయా దేశాల బోర్డులు సైతం ఈ షరతు మీదే వారిని తిరిగి భారత్‌కు పంపేందుకు అంగీకరించాయి. మే 26న దక్షిణాఫ్రికా ఆటగాళ్లు, మే 27న ఇంగ్లండ్ క్రికెటర్లు మళ్లీ స్వదేశం బాట పట్టనున్నట్టు తెలుస్తున్నది. ఈ ప్రభావం గుజరాత్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ జట్లపై అధికంగా పడనుంది.తాజా సీజన్ పునరుద్ధరణ ప్రకటన తర్వాత బుధవారం నాటికి పలు జట్లు అందుబాటులో ఉన్న ఆటగాళ్లతో ప్రాక్టీస్ సెషన్స్‌ను తిరిగి ప్రారంభించాయి. గుజరాత్ టైటాన్స్ మంగళవారం నుంచే ప్రాక్టీస్ మొదలుపెట్టగా బుధవారం పంజాబ్, లక్నో, ముంబై ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. చెన్నై ఆటగాళ్లు కూడా చెపాక్‌కు చేరుకుంటున్న విషయాన్ని ఆ జట్టు ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సైతం బుధవారం ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొన్నాడు.



## ఇంగ్లండ్ మాస్టర్ ప్లాన్.. టీమిండియా సిరీస్‌కు పేస్ అస్త్రం..!




జూన్‌లో భారత జట్టుతో జరుగబోయే సిరీస్‌కోసం ఇంగ్లండ్ పక్కాగా సన్నద్ధమవుతోంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గైర్హాజరీలోని టీమిండియాకు చెక్ పెట్టేందుకు బెన్ స్టోక్స్ బృందం పకడ్బందీ వ్యూహ రచన చేస్తోంది. ఈ క్రమంలో ఆ దేశ బోర్డు మాజీ పేసర్ టిమ్ సౌథీ(౧తిఎ ాానీబీబిష్ట్రవవ)ని తమ కోచింగ్ సిబ్బందిలో చేర్చుకుంది. భారత్‌పై మెరుగైన రికార్డు కలిగిన అతడిని 'స్పెషలిస్ట్ స్కిల్స్ కన్సల్టంట్' గా నియమించింది.న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ అయిన సౌథీ మూడు ఫార్మట్లకు తన సేవలు అందించనున్నాడు. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో జింబాబ్వే (జితిఎజీఎలివ)తో జరగనున్న ఏకైక టెస్టుతో ఈ కివీస్ మాజీ కెప్టెన్ తన బాధ్యతల్లో మునిగిపోనున్నాడు. 'టీమిండియాతో టెస్టు సిరీస్ వరకూ సౌథీ స్పెషలిస్ట్ స్కిల్స్ కన్సల్టంట్‌గా కొనసాగుతాడ'ని గురువారం ఇంగ్లండ, వేల్స్ క్రికెట్ బోర్డు వెల్లడించింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లో భాగంగా ఇంగ్లండ్ జట్టు భారత్‌తో తలపడనుంది. కీలకమైన ఈ సిరీస్‌ను బోర్డు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అందుకే.. అనుభవజ్ఞుడైన మాజీ పేసర్ టిమ్ సౌథీకి ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడు ఇంగ్లండ్ పేస్ బౌలర్లను మరింత రాటుదేలుస్తాడనే ఈసీబీ భావిస్తోంది. మరోవైపు ది హండ్రెడ్ లీగ్(౧ష్ట్రవ ఊబీనిటతీవట ఒవజీణబీవ)లో ఆటగాడిగాను సౌథీ బరిలోకి దిగనున్నాడు. బర్మింగ్‌హమ్ ఫీనిక్స్ ఫ్రాంచైజ్ ప్రధాన పేసర్‌గా ఆడనున్నాడున్యూజిలాండ్ మాజీ కెప్టెన్ అయిన సౌథీ నిరుడు డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. టీమిండియాపై చిరస్మరణీయ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన అతడు.. కివీస్ తరఫున అత్యధిక వికెట్ల వీరుడిగా పేరొందాడు. మూడు ఫార్మాట్లలో తన పేస్ పవర్ చేపించిన ఈ స్పీడ్‌స్టర్ వన్డేల్లో 221 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో 391, టీ20ల్లో 164 వికెట్లు సౌథీ ఖాతాలో ఉన్నాయి.

## వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేతకు 36 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ




దుబాయ్: వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు చెందిన ప్రైజ్‌మనీని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇవాళ ప్రకటించింది. గత టోర్నీలతో పోలిస్తే .. నజరానాను రెండింతలు పెంచేశారు. వచ్చే నెల జూన్ 11వ తేదీ నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ ఫైనల్ నెగ్గిన జట్టుకు 3.6 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కనున్నది. గత ఎడిషన్‌తో పోలిస్తే ఇది రెండింతలు ఎక్కువే. 2023లో ఇండియాపై ఫైనల్లో నెగ్గిన ఆస్ట్రేలియాకు 1.6 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది.2025 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్.. లార్డ్స్ మైదానంలో జరగనున్నది. ఇక ఫైనల్లో ఓడిన జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ అందుతుంది. గత ఏడాది టోర్నీలో రన్నరప్‌కు 8 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ కల్పించారు. టెస్టు క్రికెట్ ప్రాముఖ్యతను పెంచే ఉద్దేశంతో ప్రైజ్‌మనీ పెంచినట్లు ఐసీసీ ఓ ప్రకటనలో వెల్లడించింది.డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఈసారి దక్షిణాఫ్రికా ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్‌తో జరిగిన హోం సిరీస్‌లో ఆ జట్టు నెగ్గింది. 69.44 శాతం పాయింట్లతో టేబుల్‌లో అగ్రస్థానంలో నిలుచున్నది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా 67.54 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నది. 50.00 పాయింట్లతో ఇండియా మూడవ స్థానంలో నిలుచున్నది.ఐసీసీ చైర్మెన్ జే షా మాట్లాడుతూ.. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు చెందిన మూడవ సైకిల్ ఆసక్తికరంగా సాగినట్లు చెప్పారు. కాంపిటీషన్ చివరలో మాత్రమే ఫైనలిస్టుల వివరాలు తెలిసినట్లు తెలిపారు. వేర్వేరు దేశాలకు చెందిన ఆటగాళ్ల అసాధారణ పర్ఫార్మెన్స్ ఆకట్టుకున్నట్లు తెలిపారు. లార్డ్స్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను క్రికెట్ అభిమానులు ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నట్లు జే షా చెప్పారు.

## బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు.. కర్నల్ సోఫియా ఖురేషీకి మద్దతుగా నిలిచిన శిఖర్ ధావన్

భారత సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ కార్యక్రమంలో పాల్గోన్న విజయ్ షా మాట్లాడుతూ.. ఉగ్రవాదులు మన సోదరీమణుల సింధూరాన్ని తుడిచి, వితంతువులను చేశారు. అయితే అదే ఉగ్రవాదుల మతానికి చెందిన సోదరి(సోఫియా ఖురేషీ)ని సైనిక విమానంలో మోదీజీ పాక్‌కు పంపించి పాఠం నేర్పించారు అని విజయ్ షా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో, మధ్యప్రదేశ్ బీజేపీ హైకమాండ్ విజయ్ షాను పిలిపించి మందలించింది. అనంతరం, విజయ్ షా స్పందిస్తూ, ఉగ్రవాదుల దుశ్చర్యలతో తన మనస్సు కలత చెందడం వల్ల అలా మాట్లాడానని, కులమతాలకు అతీతంగా ఖురేషీ చేసిన సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఆమెను కించపరిచే ఆలోచన తనకెప్పుడూ లేదని, తన మాటలు ఎవరినైనా నొప్పించి ఉంటే పదిసార్లు క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అన్నారు.మరోవైపు, మంత్రి విజయ్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేతలతో పాటు సినీ ప్రముఖులు తప్పుబడుతూ సోఫియాకి మద్దతుగా నిలుస్తున్నారు. తాజాగా ఇండియన్ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా విజయ్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ.. కర్నల్ సోఫియా ఖురేషీకి మద్దతుగా నిలిచాడు."భారతదేశం యొక్క గొప్పతనం దాని ఐకమత్యంలోనే ఉంది. కల్నల్ సోఫియా ఖురేషి లాంటి ధైర్యవంతులకు, దేశం కోసం ఎంతోమంది పోరాడిన భారతీయ ముస్లింలకు నా అభినందనలు. మనం దేని కోసం నిలబడతామో వాళ్ళు చూపించారు. జై హింద్!" అంటూ శిఖర్ ధావన్ రాసుకోచ్చాడు.




# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్ధాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతునారు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్ళ,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట



చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్దకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?







ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఎఖా) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7-14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబే గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా-కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి



సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.




# సంచలన కాంబినేషన్ హ్యాట్రిక్ పై కన్నేసారా?



బాలీవుడ్ లో రాజ్ కుమార్ హిరాణీ బ్లాక్ బస్టర్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆయన నుంచి సినిమా రావడానికి మూడు నాలుగేళ్లు పడుతుంది. కానీ వచ్చిందంటే? ఓ గొప్ప చిత్రంతోనే ప్రేక్షకుల ముందుకు రావడం ఆయన ప్రత్యేకత. గత సినిమా 'డంకీ' భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఆ సినిమా అంచ నాలను పూర్తి స్థాయిలో అందుకోలేకపోంది. మంచి సినిమాగా విమర్శకుల ప్రశంసలు అందు కున్నా? ఆయన రేంజ్ హిట్ చిత్రంగా కనిపించలేదు. అప్పటి నుంచి హిరాణీ నుంచి కొత్త సినిమా ప్రకటన రాలేదు. దీంతో ఆ సినిమా న్యూస్ చెబుతారా? అని హిరాణీ అభిమానులంతా వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ కుమార్ హిరాణీ మరోసారి బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ నిస్ట్ అమీర్ ఖాన్ తో సినిమా చేసే దిశగా అడుగు లు వేస్తున్నారు. ఇద్దరి కాంబినేషన్ లో మరో కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుందని వినిపిస్తుంది. స్టోరీ విషయంలో క్లారిటీ లేదు గానీ ఇద్దరు మధ్య మాత్రం చర్చలు జరుగుతున్నట్లు హిరాణీ కన్ఫమ్ చేసారు.మూడు స్టోరీ లైన్ ల్ లతో హిరాణీ మూవ్ అవుతున్నారు. కానీ అందులో ఏ స్టోరీ లో అమీర్ కనిపిస్తారు అన్నది క్లారిటీ ఇవ్వడం లేదు. ఆయన ఎలాంటి కథ తెచ్చినా అమీర్ చేయడానికి సిద్దంగా ఉంటారు. ఆయనపై అమీర్ కు అంత నమ్మకం. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో రిలీజ్ అయిన '3 ఇడియట్స్', 'పీకే' చిత్రాలు ఎలాంటి విజయాలు సాధించాయో తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ ఇద్దరు చేతులు కలపలేదు. అలాగే హిరాణీ ఆయన పాత సినిమాలకు సీక్వెల్ చేసే ఆలోచనలో కూడా ఉన్నట్లు గతంలో వెల్లడించారు. 'మున్నాభాయ్' కి సీక్వెల్ ఆలోచన ఉంది. ఆ కథ ప్రథమార్ధం కూడా సిద్దమైనట్లు వెల్లడించారు. ద్వితీయార్ధం నుంచే కలం కదలలేదన్నారు. మరి తాజాగా అమీర్ తో కామెడీ ఎంటర్ టైనర్ అయితే 'పీకే2' అవుతుందా? అన్న ప్రచారం మొదలైంది. అమీర్ తో ఏ సినిమా అయినప్పటికీ వచ్చే ఏడాది ఆ చిత్రాన్ని ప్రారంభించాలన్నది ప్లాన్.

# 'తమ్ముడు' తప్పుకోవడంతో రేసులోకి 'కింగ్ డమ్'?

సమ్మర్ సీజన్‌లో టాలీవుడ్ సినిమాలు వరుసగా వాయిదా పడుతూ అభిమానులను నిరాశపరుస్తున్నాయి. 'హరిహర వీరమల్లు', 'విశ్వంభర' సినిమాల పనులు ఆలస్యం, ఇతర కారణాలతో మే నుంచి జూన్‌కు వాయిదా పడ్డాయి. ఇప్పుడు 'కింగ్‌డమ్', 'తమ్ముడు' సినిమాలు కూడా వాయిదా వార్తలతో అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. సమ్మర్ సీజన్‌లో భారీ సినిమాలు ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించేందుకు సిద్ధంగా ఉంటాయని అందరూ భావిస్తుండగా, ఈ వాయిదాలు చర్చనీయాంశంగా మారాయి. 'కింగ్‌డమ్' సినిమా కూడా పలు కారణాల వల్ల ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తోంది. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్‌లో ఆలస్యం, పోస్ట్-ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడంతో రిలీజ్ డేట్ ఎన్నోసార్లు మారింది. మొదట మే 30న విడుదల కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు మరోసారి వాయిదా పడింది. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'కింగ్‌డమ్' యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో సితార బ్యానర్‌పై నిర్మితమవుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పవర్ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని, భాగ్యశ్రీ బోర్సే అతని సరసన నటిస్తూ అందరినీ ఆకర్షిస్తుందని సమాచారం. అనిరుద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా టీజర్, గ్లింప్స్‌లు ఇప్పటికే సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేశాయి. లేటెస్ట్ సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జులై 4 విడుదల కానుంది. మొదట ఈ తేదీన విడుదల కావాల్సిన 'తమ్ముడు' సినిమా వాయిదా పడే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో రూపొందుతున్న 'తమ్ముడు' సినిమాలో నితిన్ హీరోగా



నటిస్తున్నాడు. ఈ రెండు సినిమాలు ఒకే రోజు విడుదలైతే బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ తప్పదని భావించిన నిర్మాతలు, 'తమ్ముడు'ను వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. 'తమ్ముడు' సినిమా కొత్త రిలీజ్ డేట్ కోసం నిర్మాతలు చూస్తున్నారు. ఈ సినిమా సిస్టర్ సెంటిమెంట్ తో డిఫరెంట్ ఫ్యామిలీ డ్రామాగా రూపొందుతోందని సమాచారం. ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'కింగ్‌డమ్', 'తమ్ముడు' సినిమాలు హిట్ కావడం విజయ్ దేవరకొండ, నితిన్ లకు చాలా అవసరం. ఇటీవలి కాలంలో వీరిద్దరూ పెద్దగా సక్సెస్ సాధించలేకపోయారు. విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్', నితిన్ 'రాబిన్ హుడ్' సినిమాలు నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు సినిమాలు వీరి కెరీర్‌లో కీలకంగా మారనున్నాయి. మరి ఈ సినిమాలు ఎలాంటి విజయం సాధిస్తాయో చూడాలి.



# రాజమౌళి సినిమాతో మాకెలాంటి సంబంధం లేదు



: దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో 2012లో వచ్చిన ఈగ సినిమా చేసిన సంచలనం అంతా ఇంతా కాదు. నాని హీరోగా నటించిన ఆ సినిమా గురించి అప్పట్లో అందరూ ఎంతో గొప్పగా చెప్పుకున్న విషయం తెలిసిందే. ఒక ఈగతో ఇలాంటి మ్యాజిక్ చేయొచ్చా అని ఆడియన్స్ అందరూ ఆశ్చర్యపోయేలా రాజమౌళి ఆ సినిమాను తీసి తన సత్తా చాటాడు. ఇదిలా ఉంటే ప్రేమలు మూవీలో నటించిన మాథ్యూ థామస్ ప్రధాన పాత్రలో ఇప్పుడు లవ్లీ అనే సినిమా వస్తోంది. మే 16న ఈ సినిమా మలయాళంతో పాటూ తెలుగు లో కూడా రిలీజ్ కానుంది. ఈగతో ఓ మనిషికి ఏర్పడిన ఫ్రెండ్‌షిప్ ఆధారంగా ఈ సినిమా రూపొందింది. దీంతో ఈ సినిమాను రాజమౌళి ఈగతో పోలుస్తూ నెటిజన్లు సోషల్ మీడియాలో పలు కామెంట్స్ చేస్తుండగా, వాటిపై మాథ్యూ స్పందించాడు. లవ్లీ సినిమా చాలా విభిన్నమైన కథతో రూపొందిందని, ఒక మనిషికి, ఈగకు మధ్య ఉండే స్నేహం ఎంత గొప్పగా ఉంటుందో దాన్ని అందరి మనసుని హత్తుకునేలా చూపించామని, లవ్లీ చూశాక అందరకీ ఓ ఫీల్‌గుడ్ సినిమా చూశామనే మంచి అభిప్రాయం కలుగుతుందని, ఎంతో సరదాగా ఉండే ఈ సినిమాను ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. లవ్లీ ట్రైలర్ చూసి అందరూ రాజమౌళి ఈగ సినిమాతో పోలుస్తున్నారు. ఈగ మూవీ యాక్షన్ థ్రిల్లర్ గా ఉంటుంది. ఆ సినిమాలో ఈగనే హీరో. కానీ తమ సినిమాలో ఈగ హీరో కాదని, ఈగ పేరు లవ్లీ కావడంతో తమ సినిమాకు లవ్లీ అనే పేరుని పెట్టామని.. సినిమా చూశాక ప్రతీ ఒక్కరికీ ఈ టైటిల్ పర్ఫెక్ట్ అనిపిస్తుందని చెప్పుకొచ్చాడు మాథ్యూ థామస్. ఈ సందర్భంగా బ్రోమాన్స్ సినిమాలో తన యాక్టింగ్ పై వచ్చిన విమర్శలపై కూడా మాథ్యూ మాట్లాడాడు. ఆ సినిమాలో కోపాన్ని కంట్రోల్ చేసుకోలేని వ్యక్తిగా కనిపించిన తన నటన కొన్ని సీన్స్ లో బాలేదని చాలా మంది కామెంట్స్ చేశారని, కానీ తాను మాత్రం ఆ పాత్రకు అనుగుణంగానే నటించానని చెప్పాడు. అయితే సినిమా రిలీజై తన యాక్టింగ్ పై వచ్చిన విమర్శలు విన్న తర్వాత సినిమా చూస్తే తనక్కూడా కాస్త ఓవర్ గా నటించినట్టు అనిపించిందని మాథ్యూ చెప్పాడు.

# రామ్ చరణ్ 'పెద్ది' హవా: లండన్‌లో ఫ్యాన్స్ నుంచి స్పెషల్ సర్ ప్రైజ్

: రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక సినిమా హైప్ వరల్డ్ వైడ్ గా గట్టిగానే పెరుగుతోంది. బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ మాగ్నమ్ ఓపస్, రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇక సినిమా వచ్చే ఏడాది మార్చి 27 విడుదల కానుంది. 'పెద్ది' ఫస్ట్ షాట్ గ్లింప్స్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ముఖ్యంగా గ్లింప్స్ చివరిలో రామ్ చరణ్ వేసిన క్రికెట్ షాట్ అభిమానులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సినిమా కోసం అభిమానుల ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఇక లండన్‌లో రామ్ చరణ్ క్రేజ్ మరోసారి హైలెట్ అయ్యింది. మే 14న మేడమ్ టుస్సాడ్స్‌లో తన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం తర్వాత, రామ్ చరణ్ అభిమానులను కలిశాడు. అభిమానులు అతనికి 'పెద్ది' కస్టమైజ్డ్ బ్యాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు.ఈ ఇంటర్నేషనల్ స్టైల్ ఇంగ్లీష్ విల్లో బ్యాట్‌ను కస్టమైజ్ చేయడానికి భారీ ఖర్చు అవుతుంది, కానీ 'పెద్ది' సినిమా పట్ల అభిమానుల ఉత్సాహం ఈ గిఫ్ట్‌ను మరింత ప్రత్యేకంగా మార్చింది. రామ్ చరణ్ అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. అలాగే 'పెద్ది' సినిమా తన 'రంగస్థలం' కంటే భారీగా ఉంటుందని చెప్పి వారి ఆసక్తిని మరింత పెంచాడు. 'రంగస్థలం' 2018లో రూ.216 కోట్ల గ్రాస్ సాధించి, రామ్ చరణ్ కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో 'పెద్ది' సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందనే దానిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గ్లింప్స్‌లో చూపించిన క్రికెట్ షాట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా, క్రికెటర్లను కూడా ఆకర్షించింది. కొందరు క్రికెటర్లు ఈ షాట్‌ను రీక్రియేట్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారు, ఇది సినిమా క్రేజ్‌ను మరింత పెంచింది. ఈ గ్లింప్స్ యూట్యూబ్‌లో 24 గంటల్లో 2 మిలియన్ వ్యూస్ సాధించి ట్రెండ్ సెట్ చేసింది. 'పెద్ది' సినిమా భారతీయ సినిమా చరిత్రలో భారీ స్థాయిలో రూపొందుతోంది. ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జాన్వీ కపూర్, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం, రామ్ చరణ్‌ను ఓ కబడ్డీ ప్లేయర్‌గా చూపించనుంది. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, లండన్‌లో 'పెద్ది' కస్టమైజ్డ్ బ్యాట్ గిఫ్ట్, క్రికెట్ షాట్ ట్రెండ్‌తో రామ్ చరణ్ క్రేజ్ మరోసారి నిరూపితమైంది. 'రంగస్థలం' కంటే భారీ విజయం సాధిస్తుందని రామ్ చరణ్ చెప్పడంతో అభిమానుల ఆసక్తి రెట్టింపైంది. మరి ఈ సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.



# నయన్ కెరీర్లోనే మొదటిసారి ఇలా!

సౌత్ ఇండియన్ సినిమాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది నయనతార. లేడీ సూపర్ స్టార్ గా ప్రశంసలు అందుకుంటున్న నయనతార చాలా కాలంగా ఎంతో డిమాండ్ ఉన్న హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు సొంతం చేసుకుంది. పలు సక్సెస్‌ఫుల్ సినిమాలు, మంచి ట్రాక్ రికార్డుతో నయనతార కమర్షియల్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతోంది. పెళ్లి అయినప్పటికీ నయన్ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. మునుపటి లానే సినిమాలు చేస్తూ కెరీర్ లో ముందుకు దూసుకెళ్తుంది. స్టార్ హీరోయిన్ గా సత్తా చాటుతూ అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకునే హీరోయిన్ గా కొనసాగుతున్న నయన్ ఇప్పుడు తీసుకున్న ఓ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.అనిల్ రావిపూడి డైరెక్టర్ గా మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న తెలుగు సినిమా కోసం నయనతార తన రెమ్యూనరేషన్ ను ఎవరూ ఊహించని విధంగా తగ్గించిందని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మలయాళ సినిమాతో ఇండస్ట్రీకి అడుగుపెట్టి హీరోయిన్ గా కెరీర్ ను స్టార్ట్ చేసింది నయనతార. అప్పట్నుంచి తమిళ, తెలుగు సినిమాలతో పాటూ మొన్నామధ్య జవాన్ సినిమాలో షారుఖ్ తో కలిసి బాలీవుడ్ లో ఎంటరై అక్కడ కూడా భారీ అభిమానులను సొంతం చేసుకుంది నయన్. తెలుగులో నయనతార చివరిగా గాడ్‌ఫాదర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత నయన్ నుంచి మరో తెలుగు సినిమా వచ్చింది లేదు. ఇప్పుడు మళ్లీ మెగాస్టార్ తో కలిసి నయన్ స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది. అయితే ముందుగా ఈ సినిమా కోసం నయనతార రెమ్యూనరేషన్ రూ.18 కోట్లు అని వార్తలొచ్చాయి కానీ ఇప్పుడు ఆఖరిగా ఆమె పారితోషికాన్ని నిర్మాతలు రూ.6 కోట్లకు ఫిక్స్ చేసినట్టు సమాచారం.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**